ABINAND GRAND
HOTELS & RESORTS
Plot No.11, Shiva Ganga Colony,
Opp. Big Bazaar, L.B. Nagar,
Hyderabad - 500 068.
Ph:040-24039994, 24039995, 24039996
www.abinandgrand.com

# నేటి కేసరి
NETI KESARI TELUGU DAILY
తెలుగు దినపత్రిక

Click Here
E- Paper

సోమవారం 11 - 08 - 2025 హైదరాబాద్ సంపుటి: 16 సంచిక: 192 పేజీలు : 12 వెల : 2/-



## హైదరాబాద్‌లో సీఎం రేవంత్ ఆకస్మిక పర్యటన

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైదరాబాద్ మహానగరంలో ఆకస్మిక పర్యటన జరుపుతున్నారు. భారీ వర్షాలు కారణంగా.. నగరంలోని పలు ప్రాంతాలు నీట మునిగాయి. ఈ నేపథ్యంలో ఆయన పలు బస్తీల్లో పర్యటిస్తున్నారు.

**హైదరాబాద్ - నేటి కేసరి ప్రతినిధి**

ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలతో హైదరాబాద్ మహానగరం తడిసి ముద్దవుతుంది. వరుసగా ప్రతి రోజు నగరంలో ఏదో ఒక ప్రాంతంలో భారీ వర్షం కురుస్తునే ఉంది. దీంతో లోతట్టు ప్రాంతాలు జలమయమైనాయి. రహదారులపై సైతం భారీగా వర్షపు నీరు నిలిచిపోతుంది. డ్రైనేజీలోని మురుగు నీరు సైతం రహదారులపైకి వచ్చి భారీగా చేరుతుంది. అలాగే ఎక్కడికక్కడ ట్రాఫిక్ జామ్ ఏర్పడుతుంది. అటువంటి పరిస్థితుల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా రంగంలోకి దిగారు. ఆదివారం హైదరాబాద్‌లోని వరద ముంపు ప్రాంతాలను ఉన్నతాధికారులతో కలిసి ఆయన స్వయంగా పరిశీలించారు. బల్కంపేటలోని ముంపు ప్రాంతాలను ఆయన పరిశీలించారు. అందులో భాగంగా బస్తీ వాసులతో ఆయన మాట్లాడారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.మంచి నీరు ఎలా వస్తుంది.. అందులో ఏమైనా మురుగు నీరు కలుస్తుందా? అంటూ వారిని స్వయంగా అడిగి తెలుసుకున్నారు. అలాగే అంతకుముందు అమీర్‌పేట మైత్రీవనం సమీపంలోని గంగూబాయి బస్తీ, బుద్ధ నగర్‌ను ఆయన సందర్శించారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వారి సమస్యలను యుద్ధ ప్రాతిప దికన పరిష్కరించాలని ఈ సందర్భంగా ఉన్నతాధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. అలాగే వర్షాల నేపథ్యంలో సహాయక చర్యలపై సీఎం ఆరా తీశారు. ఈ వరద ప్రభావంపై హైడ్రా కమిషనర్ సహా ఇతర అధికారులను ఆయన వివరాలు అడిగి తెలుసుకున్నారు. స్థానికంగా డ్రైనేజీ వ్యవస్థను సైతం ఆయ న పరిశీలించారు. ముంపు సమస్య రాకుండా యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని అధికారులను ఆయన ఆదేశించారు.



## మూడు వందేభారత్ రైళ్లు ప్రారంభించిన మోదీ

**హైదరాబాద్ - నేటి కేసరి ప్రతినిధి**

దేశ ప్రధానమంత్రి మోడీ బెంగళూరులో పర్యటిస్తున్నారు. ఆదివారం కెఎస్ఆర్ రైల్వే స్టేషన్ (%ఖూ= ఝఅశ్రీఝఎ ర్ఫ్అశీఅ%) నుండి మూడు వందే భారత్ రైళ్లను జెండా ఊపి ప్రారంభించారు. వీటిలో బెంగళూరు-బెళగావి, మాతా వైష్ణోదేవి కాత్రా-అమృత్సర్, నాగ్‌పూర్-పుణే వందే భారత్ రైళ్లు ఉన్నాయి. తరువాత, ఎలక్ట్రానిక్ నగరాన్ని బొమ్మనహళ్లితో అనుసంధానించే ఎల్లో లైన్ మెట్రో సేవను ప్రధానమంత్రి ప్రారంభించారు. బెంగళూరు-బెళగావి వందేభారత్ రైలులో ప్రయాణించి విద్యార్థులతో ముచ్చటించారు.బెంగళూరులో మెట్రో ఎల్లో లైన్ ప్రారంభం.. ప్రధాని మోదీ మరో ముఖ్యమైన ప్రాజెక్ట్‌ను ప్రారంభించారు. బెంగళూరులోని ఎల్లో లైన్ మెట్రో సేవను ప్రారంభించారు. ఈ లైన్ మొత్తం 19.15 కిలోమీటర్ల పొడవు, 16 స్టేషన్లతో ఉంటుంది. ఈ కొత్త లైన్ (రాగిగుడ్డ) నుంచి బొమ్మసంద్ర వరకు ప్రయాణాన్ని సౌకర్యవంతం చేస్తుంది. ఈ కొత్త మెట్రో లైన్ ప్రారంభంతో బెంగళూరులోని హొసూర్ రోడ్, సిల్క్ బోర్డు వంటి రద్దీ ప్రాంతాల్లో ట్రాఫిక్ రద్దీని తగ్గించడంలో సహాయపడుతుంది. ముఖ్యంగా ఈ మార్గం ప్రజల కోసం సమయాన్ని పొడిగించి, రద్దీని తగ్గించడంలో కీలక పాత్ర 2లో

## ప్రాజెక్ట్‌లను నిర్వీర్యం చేసిన బీఆర్ఎస్



**హైదరాబాద్ - నవభారత్ ప్రతినిధి**

ఖమ్మం, ఆగస్ట్ 10: గత ప్రభుత్వం ప్రాజెక్టులను నిర్వీర్యం చేసిందంటూ బీఆర్ఎస్ పార్టీపై రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మండిపడ్డారు. కమీషన్ల కోసమే ప్రాజెక్టు మధ్యలో పనులను అర్ధాంతరంగా ముగించేసిందని విమర్శించారు. ఆదివారం ఖమ్మం జిల్లా మధిర మండలం వంగవీడులో రూ. 630 కోట్లతో నిర్మించ తలపెట్టిన జవహర్ ఎత్తిపోతల పథకానికి రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కతో కలిసి 2లో



## హైదరాబాద్‌లో భారీ వర్షం

**హైదరాబాద్ - నేటి కేసరి ప్రతినిధి**

నగరంలో పలుచోట్ల భారీ వర్షం కురుస్తుంది. బోడుప్పల్, మేడిపల్లి, ఉప్పల్, రామాంతపూర్, పీర్జాదిగూడ, కుత్బుల్లాపూర్, బహదూర్‌పురాలో వరుణుడు తన ప్రతాపం చూపిస్తున్నాడు. అలాగే నగరంలో ఇవాళ సాయంత్రం 6 గంటల వరకు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ హెచ్చరించింది. ఈ నేపథ్యంలో అత్యవసరమైతే తప్ప ప్రజలు బయటకు రావొద్దని అధికారులు సూచిస్తున్నారు. అయితే ఇప్పటికే.. హైదరాబాద్‌కు ఎల్లో అలర్ట్ జారీ అయిన సంగతి తెలిసిందే.. అలాగే రానున్న 3 గంటల్లో నగరంలోని మరికొన్ని ప్రాంతాల్లో వర్షం పడే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ హెచ్చరించింది. ఈ మేరకు నగరంలో కురుస్తున్న భారీ వర్షాలకు అధికార యంత్రాంగం అలర్ట్ అయ్యింది.

ఈ నేపథ్యంలో అమీర్‌పేట్, మైత్రివనం వద్ద వాటర్ లాగింగ్ పాయింట్స్‌ను హైడ్రా కమీషనర్ రంగనాథ్ పరిశీలిస్తున్నారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి సూచిస్తున్నారు. అవసరమైతే తప్ప ఎవరూ ప్రయాణాలు చేయకూడదని అధికారులు చెబుతున్నారు. కాగా, అన్ని శాఖల అధికారులు ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షించాలని ప్రభుత్వం ఆదేశించింది. ఈశాన్య బంగాళాఖాతంలో కొనసాగు తున్న ద్రోణి ప్రభావంతో తెలంగాణలో పలుచోట్ల వర్షాలు కురుస్తున్నాయి. ఈ మేరకు తెలంగాణలో 8 జిల్లాలకు ఆరెంజ్, 23 జిల్లాలకు ఎల్లో అలర్ట్ ప్రకటించింది వాతావరణ శాఖ. మహబూబాబాద్, మంచిర్యాల, నల్గొండ, నిర్మల్, రంగారెడ్డి, సూర్యాపేట, వికారాబాద్, వరంగల్ జిల్లాలకు భారీ వర్ష సూచన ఉన్నట్లు తెలిపింది. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రజలు జాగ్రత్తగా ఉండాలని ప్రభుత్వం సూచిస్తుంది.

## మాజీలను చేర్చుకుంటే బలపడతామని బీజేపీ భ్రమపడుతుంది

**హైదరాబాద్ - నవభారత్ ప్రతినిధి**

సూర్యాపేట : మాజీ మంత్రి జగదీష్ రెడ్డి మరోసారి హాట్ కామెంట్స్ చేశారు. బీజేపీ సహకారంతో కాంగ్రెస్ పార్టీ బీఆర్ఎస్‌ను లేవనీయకుండా చేయాలనే కుట్ర చేస్తుందని ఆరోపించారు. మాజీ సీఎం కేసీఆర్ అరెస్ట్ కోసం కాంగ్రెస్ తాపత్రయపడుతోందని తెలిపారు. రేపటి తెలంగాణ కేసీఆర్ దేనని తెలిసే.. ఇరు పార్టీలు కలిసి కుయుక్తులు పన్నుతున్నాయని విమర్శించారు. కేసీఆర్‌ని అరెస్ట్ చేయడం కాంగ్రెస్ వల్ల కావడం లేదని, సీబీఐకి అప్పగిస్తే తాము అరెస్ట్ చేస్తామని కేంద్ర మంత్రి బండి సంజయ్ పోటీ పడుతున్నారని జగదీష్ రెడ్డి పేర్కొన్నారు. గల్లీ నాయకులకు ఢిల్లీ ప్రమోషన్లు వస్తే.. ఇలాంటి పనులే చేస్తారని ఎద్దేవా చేశారు. వారికి ప్రమోషన్లు రావడం వల్లే రాష్ట్ర ప్రజలకు కష్టాలొచ్చాయని చెప్పుకొచ్చారు. మాజీలను చేర్చుకుంటే బలపడతామని బీజేపీ భ్రమపడుతుందని విమర్శించారు. ప్రధాని మోదీ పని అయిపోయిందని, ఇతరుల ఆక్సిజన్ మీద నడిచే పార్టీ బీజేపీ అని కీలక వ్యాఖ్యలు చేశారు. ఫోన్ ట్యాపింగ్ విషయంలో దమ్ముంటే కుటుంబంతో బండి సంజయ్ గుడిలో ప్రమాణం చేయాలని జగదీష్ రెడ్డి సవాల్ విసిరారు.



## కేటీఆర్‌కు రాఖీ ఎందుకు కట్టలేదంటే..

**హైదరాబాద్ - నవభారత్ ప్రతినిధి**

మాజీ మంత్రి కేటీఆర్‌తో గ్యాప్‌పై మాట్లాడటానికి ఎమ్మెల్సీ, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఇష్టపడలేదు. కేటీఆర్‌కు రాఖీ ఎందుకు కట్టలేదనే మీడియా ప్రశ్నకు సమాధానం చెప్పకుండా ఆమె దాటవేశారు. బీఆర్ఎస్‌పైనే ఎందుకు ఫోకస్ చేస్తున్నారని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో సీఎం రేవంత్‌రెడ్డి ఒక మాట, 2లో



# ప్రాజెక్ట్‌లను నిర్వీర్యం చేసిన బీఆర్ఎస్

**మొదటిపేజి తరువాయి**

మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో అసంపూర్తిగా ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు తమ ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. ఇందిరమ్మ అంటేనే పేదల ప్రభుత్వమని ఆయన అభివర్ణించారు.

10 ఏళ్లలో కేసీఆర్ ఒక్క ఇల్లు అయినా నిర్మించాడా? అని ప్రజలను ఈ సందర్భంగా ఆయన సూటిగా ప్రశ్నించారు. అలాగే గత ప్రభుత్వంలో ముఖ్యమంత్రి కేసీఆర్ సన్న బియ్యం పంపిణి చేశాడా? అంటూ ప్రజలను అడిగారు. రూ. 12 వేల కోట్లతో ఆర్ అండ్ బి రోడ్లు నిర్మాణం చేసేందుకు తమ ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచన ప్రజా సంక్షేమంపై మాత్రమే ఉంటుందని.. అంతే కానీ ఓట్లపై ఉండదంటూ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కుండబద్దలు కొట్టారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క.. అపర భగీరథుడని ఈ సందర్భంగా ఆయన అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.. నాగార్జున సాగర్ చివరి ఆయకట్టు రైతులకు తొలిసారి నీరు ఇచ్చేందుకు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కంకణం కట్టుకున్నారని తెలిపారు. దశబ్ద కాలంగా జవహార్ ఎత్తిపోతల పథకాన్ని నిర్వీరం చేసిన ఘనత గత ప్రభుత్వానికే దక్కుతోందని మండిపడ్డారు. నాగార్జునసాగర్ నీరు పాలేరు రిజర్వాయర్ ద్వారా వైరాకు అక్కడి నుంచి మధిర, ఎర్రిపాలెం మండలాలకు సాగునీరు.. తాగునీరు అందించేందుకు డిప్యూటీ సీఎం భట్టి ప్రణాళికలు రచించారని వివరించారు. అందుకు రూ.630. 30 కోట్లతో ఈ రోజు శంకుస్థాపనకు శ్రీకారం చుట్టారని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. ఒక వైపు సంక్షేమం, మరో వైపు అభివృద్ధి పనులతో రాష్ట్రాన్ని రేవంత్ సర్కార్ పరుగులు పెట్టిస్తుందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా నాలుగున్నర లక్షల ఇళ్లు మంజూరు చేశామని ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి గుర్తు చేశారు. మాట ఇచ్చాం ఇల్లు పూర్తి చేస్తున్నాం.. అర్హులైన పేద ప్రజలు ఎవరూ కూడా ఇందిరమ్మ ఇళ్లు రాదని ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఈ సందర్భంగా ప్రజలకు ఆయన సూచించారు. తమ ప్రభుత్వంలో రైతులకు టింగు టింగు మంటూ వారి ఖాతాలో రైతు భరోసా పథకం కింద నగదు పంపిణీ జరిగిందన్నారు. భూ భారతితో రైతులకు అనుకూలమైన చట్టం చేశామని మంత్రి పొంగులేటి వివరించారు. ఈ ఇందిరమ్మ ప్రభుత్వం ప్రతి పేదవానికి సేవ చేస్తుందని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి భరోసా ఇచ్చారు.

# మూడు వందేభారత్ రైళ్లు ప్రారంభించిన మోదీ

**మొదటిపేజి తరువాయి**

పోషించనుంది. బెంగళూరు మెట్రో ఫేజ్-3 ప్రాజెక్టుకు శంకుస్థాపన.. ఈ సందర్భంగా ప్రధాని మోదీ బెంగళూరు మెట్రో ఫేజ్-3 ప్రాజెక్ట్‌కు శంకుస్థాపన చేశారు. దీని విలువ రూ. 15,610 కోట్లపైగా ఉంది. ఈ ప్రాజెక్టు 44.65 కిలోమీటర్ల పొడవుతో, 31 ఎలివేటెడ్ స్టేషన్లతో సుసాధ్యం అవుతుంది. ఈ ప్రాజెక్ట్‌తో బెంగళూరులో ప్రజా రవాణా మరింత మెరుగుపడనుంది. ప్రధాని మోదీ ఆ తర్వాత రోడ్ (రాగిగుడ్డ) నుంచి ఎలక్ట్రానిక్ సిటీ వరకు మెట్రోలో ప్రయాణించారు. అలాగే ప్రధాని మోదీ బెంగళూరులోని కొన్ని ఇతర నగర కనెక్టివిటీ ప్రాజెక్టులును ప్రారంభించారు. ఈ ప్రాజెక్టులు నగర ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలను అందించడంతో పాటు, ట్రాఫిక్ సమస్యలను కూడా తగ్గించడంలో సహాయపడతాయి.

# కేటీఆర్‌కు రాఖీ ఎందుకు కట్టలేదంటే..

**మొదటిపేజి తరువాయి**

మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మరోమాట మాట్లాడుతారని ఎద్దేవా చేశారు. ఇవాళ(ఆదివారం) బంజారాహిల్స్‌లోని జాగృతి కార్యాలయంలో కవిత మీడియాతో మాట్లాడారు. కేంద్రమంత్రి బండి సంజయ్‌కు బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ వార్నింగ్ ఇచ్చినా.. బీజేపీ హై కమాండ్ ఎందుకు చర్చించలేదని నిలదీశారు. దసరా తర్వాత సింగరేణి యాత్ర చేస్తాననని ప్రకటించారు ఎమ్మెల్సీ కవిత. సింగరేణి కార్మికులకు భరోసా కల్పించేందుకే ఈ యాత్ర చేస్తున్నట్లు తెలిపారు కార్మికుల సమస్యలపై కలసి అలయన్స్‌గా పనిచేస్తామని వెల్లడించారు. తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘానికి తాను గౌరవ అధ్యక్షురాలిగా ఉన్నానని చెప్పుకొచ్చారు. రాబోయే రోజుల్లో లెఫ్ట్ సంఘాలతో కలసి పనిచేస్తామని పేర్కొన్నారు. ఈసారి సింగరేణి కార్మికులకు దసరా బోనస్‌ను 37శాతం ఇవ్వాలని రేవంత్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం సింగరేణి లాభాలను ఎందుకు తక్కువ చేసి చూపిస్తోందని ప్రశ్నించారు ఎమ్మెల్సీ కవిత. సింగరేణి జాగృతి, అలయన్స్ కార్మికుల హక్కుల కోసం పోరాడుతామని ఉద్ఘాటించారు. సింగరేణిని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వీర్యం చేస్తోందని విమర్శించారు. సింగరేణిలో రాజకీయ అవినీతి ఎక్కువ అయిందని ఆరోపించారు. రేవంత్ ప్రభుత్వం తీసుకునే కార్మిక వ్యతిరేక నిర్ణయాలపై అన్ని సంఘాలు కలిసి పనిచేయాలని సూచించారు. ఓపెన్ కాస్ట్ మైన్స్‌తో పెద్ద పెద్ద వాళ్లకు లాభం జరుగుతోందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అండర్ గ్రౌండ్ మైన్స్‌ను ఓపెన్ చేయాలని కోరారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం వచ్చాక సింగరేణిలో పనిచేసేవారికి ఇండిపెండెంట్‌గా ఉద్యోగాలు ఇచ్చామని ఎమ్మెల్సీ కవిత పేర్కొన్నారు.

# ఇది ఆర్డినరీ మెంబర్‌షిప్.. 100 మంది చేరితేనే రూ. 100 మెంబర్‌షిప్..



**హైదరాబాద్ - నేటి కేసరి ప్రతినిధి**

అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు ఇవాళ భారతీయ జనతా పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామ్‌చందర్ రావు సమక్షంలో గువ్వల బీజేపీ గూటికి చేరారు. ఈ సందర్భంగా గువ్వల బాలరాజుకు రామ్‌చందర్ రావు బీజేపీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం గువ్వల బాలరాజుకు బీజేపీ సభ్యత్వం అందజేశారు రామ్‌చందర్ రావు.

# అమర్ నాథ్ సేవా సమితి సభ్యులకు సన్మాన కార్యక్రమం




**సిద్దిపేట నేటి కేసరి 10**

హరీష్ రావు మాట్లాడుతు అమర్ నాథ్ లో 14 వ సంవత్సరం 35 రోజుల పాటు భక్తులకు సేవ కార్యక్రమాలు చేసినందుకు ధన్యవాదాలు మన మనస్సే ఒక ఆలయం పనిలో పరమాత్ముడిని చూస్తున్నారు. మీకు చిన్న సాయమే కావొచ్చు.అందులో మాటల కందని తృప్తి ఉంది.అన్నం పరబ్రహ్మ స్వరూపంఅన్నదానం ఓ మనిషికి ప్రాణదానం.ప్రయత్నం మన లక్ష్యం.ఫలితం దేవుడిదే ఏ మనిషి అయినా కడుపునిండా భోజనం తింటే చిత్తశుద్ధితో నిర్మలమైన మనస్సుతో దేవుడిని చూడగలుగుతారు.ఆత్మశుద్ధిగా దేవుడిని చూడాలంటే కడుపునిండా భోజనం ఉండాలి. ముందుగా అమర్నాథ్ అన్నదాన సేవాసమితి ఏర్పాటై ఇప్పటికీ పుష్కరకాలం పూర్తయ్యింది.ఇది ఇప్పుడు 14వ సంవత్సరం నడుస్తున్నది.అందరికీ ప్రత్యేక శుభాకాంక్షలు.అత్యంత మహిమాన్వితమైన ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన తీర్థయాత్రలో అమర్నాథ్ యాత్ర ఎంతో పవిత్రమైంది.అమర్నాథ్,కేదార్నాథ్ యాత్రల్లో ప్రకృతి సహకరించదు. ఉష్టోగ్రతలు మైనస్ లో ఉంటాయి.ఎముకలు కోరికే చలి.రక్తం గడ్డగట్టే వణుకు.వేల కిలోమీటర్ల ప్రయాణం. ఎన్నో ఒడిదొడుకులు, వ్యయప్రయాసల కోర్చి ప్రయాణం. కొన్ని సందర్భాల్లో ఆకలితోనే ప్రయాణం. కడుపు నిండా తిందామంటే రుచికరమైన భోజనం దొరకని పరిస్థితి. అక్కడి బేస్ క్యాంపుల్లో తెలుగు భోజనం దొరక్క చాలా ఇబ్బంది పడ్డారు.ఇలా 2010లో సిద్దిపేట నుంచి 45 కుటుంబాలు అమర్నాథ్ యాత్రకు వెళ్లినప్పుడు మన సిద్దిపేట యాత్రీకుల పరిస్థితి.ఈ కఠోరమైన యాత్రకు శరీర సహకారం అవసరమని,ఆ వారం రోజులు తాము గడిపిన అతివృష్టి ముందు చేయబోయే పని పెద్ద కష్టమేమీ కాదని, దక్షిణాది వాస యాత్రికులకు తెలుగు రుచులతో అన్నదానం చేయాలనే తపన మొదలైంది.

2011లో 21 మంది తెలుగు వ్యక్తులు కలిసి, ప్రస్తుతం 190 మందికి పైగా సభ్యులతో అమర్నాథ్ అన్నదాన సేవాసమితి ఏర్పాటు కావడం స్ఫూర్తి దాయకం.ఇలా 2010లో మీకు జరిగిన అనుభవంతో ఆలోచన చేసి 2011లో ఆచరణ, కార్యసిద్ధితో అడుగులు వేశారు.మన మనస్సే ఒక ఆలయం మీ పనిలో మీరు పరమాత్ముడిని చూస్తున్నారు.కొంతమంది డబ్బులు ఉన్న కూడా సేవా కార్యక్రమాలు చేయరు, కానీ అమర్ నాథ్ అన్నదాన సేవా సమితి తన సొంత డబ్బులు ఖర్చు పెడుతూ సేవ చేస్తున్నారు.సేవలోనే పరమాత్ముని చూసుకుంటాం. అమర్ నాథ్ అన్నదాన సేవా సమితి సభ్యులు సిద్దిపేట పేరును దక్షిణ భారతదేశంలో నిలిపారు.అమర్ నాథ్‌లో ఫస్ట్ లంగర్ ను సిద్దిపేట వారే పెట్టారు.హనుమాన్ దీక్ష పరులకు 45 రోజుల పాటు బిక్ష కార్యక్రమం చేపట్టాం.చిత్తశుద్ధితో ఏ పనిచేసిన విజయం చేకూరుతుంది. అన్ని దానాలలో అన్న దానం చాలా గొప్పది.

## వివాహ,శుభ కార్యాలకు హాజరైన మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు



**సిద్దిపేట నేటి కేసరి 10**

సిద్దిపేట పట్టణం లో పలు వివాహ, శుభకార్యాలకు మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు హాజరై నూతన వధు వరులని ఆశీర్వదించారు.బృందావన్ బంకెట్ హల్ లో కొనయ్ పల్లి గ్రామానికి చెందిన పార్టీ సీనియర్ నాయకులు రవీందర్ రెడీ కొడుకు రీసెప్షన్ కు,కొండ భూదేవి గార్డెన్ లోని పి ఏ సి ఎస్ చైర్మన్ మహిపాల్ రెడ్డి కూతురి ఎంగేజ్మెంట్, నమస్తేతెలంగాణ జిల్లా స్టాఫర్ శ్రీనివాస్ రెడ్డి గృహ ప్రవేశం లో పటేల్ గార్డెన్ లో,మీలాన్ గార్డెన్ లో,వయోల గార్డెన్,పోలీస్ కన్వీసన్షన్ హాల్, ముదిరాజ్ ఫంక్షన్ హాల్,పద్మ నాయక గార్డెన్ లో జరిగిన పలు వివాహాలకు హాజరై నూతన వధు వరులను ఆశీర్వదించారు.

## అంగరంగ వైభవంగా శ్రీ సంతోషిమాత అమ్మవారి పుట్టినరోజు వేడుకలు

**అమ్మవారికి శనివారం రాత్రి ఆలయములో దోలోత్సవం నిర్వహణ**





**సిద్దిపేట నేటి కేసరి 10**

దేవాలయంలో శనివారం రోజు అమ్మవారి పుట్టినరోజు సందర్భంగా ఉదయం అభిషేకము మరియు పుష్పార్చన నిర్వహించి,వచ్చిన భక్తులందరికి అర్చకులచే రక్షాబంధనం చేయడం జరిగింది.సాయంత్రం 6 గంటల నుండి అమ్మవారికి అంగరంగ వైభవంగా పుష్పాలతో అలంకరించి ఊయలలో అమ్మవారిని అలంకరించి డోలోత్సవం కార్యక్రమం చేయడం జరిగింది.తదుపరి సహకరించిన దాతలకు సేవకులకు రుత్వికులకు సన్మానం చేసినారు.ఈ కార్యక్రమంలో ఆలయ పూర్వపాలక మండల చైర్మన్లు ధర్మకర్తలు శ్రీ సంతోషిమాత సేవా సమితి సభ్యులు శ్రీ సంతోషిమాత మాతృ మండల సభ్యులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసి అమ్మవారి తీర్థ ప్రసాదాలు అల్పాహారం స్వీకరించారు.

## పావని కంటి దవాఖానలో ఉచిత కంటి పరీక్షలు చేసిన జగిత్యాల ఎమ్మెల్యే



**నేటి కేసరి జగిత్యాల ఆగస్టు 10 :**

జగిత్యాల పావని కంటి దవాఖాన ఆపి,రోటరీ క్లబ్ జగిత్యాల వారి ఆధ్వర్యంలో జగిత్యాల నియోజకవర్గానికి చెందిన నిరుపేదలు 13 మందికి ఉచిత కంటి శస్త్ర చికిత్సలు జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ చేశారు. ఎమ్మెల్యే ఉచిత కంటి అద్దాలు,మందులు అందజేశారు.ఈ కార్యక్రమంలో డా.విజయ్,జిల్లా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ మానిటరింగ్ కమిటీ సభ్యులు టివి సూర్యం,మాజీ వైస్ ఎంపీపీ సొల్లు సురేందర్ ,నాయకులు సత్తి రెడ్డి, ఆసుపత్రి సిబ్బంది,నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగుడికి చెక్కు అందజేసిన జగిత్యాల శాసనసభ్యులు



**నేటి కేసరి జగిత్యాల ఆగస్టు 10 :**

జగిత్యాల రూరల్ మండలం అంతర్గం గ్రామానికి చెందిన దివ్యాంగుడు అల్లెపు నరేష్ కు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జగిత్యాల జిల్లా దివ్యాంగుల సంక్షేమ శాఖ ద్వారా మంజూరైన 50వేల రూపాయలు విలువగల చెక్కును జగిత్యాల క్యాంపు కార్యాలయంలో నరేష్ కు ఆదివారం రోజున జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అందజేశారు. ఈ కార్యక్రమంలో నక్కల రవీందర్ రెడ్డి శ్రీనివాస్,రాజేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల గుండెల్లో నిలిచేది గులాబీ జెండానే

**కెసిఆర్ నాయకత్వంలో అన్ని వర్గాలకు న్యాయం - అభివృద్ధి సంక్షేమంలో తెలంగాణ రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలిపాం**

**కాంగ్రెస్ ప్రభుత్వంలో అన్ని వర్గాలు అసంతృప్తి - మళ్ళీ కెసిఆర్ రావాలి కావాలని ప్రజలు కోరుకుంటున్నారు**



**సిద్దిపేట నేటి కేసరి 10**

ప్రతి వార్డ్ లో పార్టీ కార్యాలయాలు పార్టీ కార్యకర్తలకు, ప్రజలకు అందుబాటులో ఉంటాం.20 వార్డ్ లో కాంగ్రెస్ పార్టీ నుండి బిఆర్ఎస్ పార్టీ లో చేరికలు.సిద్దిపేట పట్టణం లోని 20 వార్డ్ లో పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు. తెలంగాణ రాష్ట్ర ప్రజలు లకెసిఆర్ రావాలని కోరుకుంటున్నారని మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు.సిద్దిపేట పట్టణం లో 20 వార్డ్ లో పార్టీ కార్యాలయం ను ప్రారంభించారు.ఈ సందర్భంగా ప్రజల గుండెల్లో నిలిచేది గులాబీ జెండానే అని, కెసిఆర్ నాయకత్వంలో అన్ని వర్గాలకు న్యాయం జరిగిందన్నారు.అభివృద్ధి సంక్షేమం లో తెలంగాణ రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలిపిన ఘనత కెసిఆర్ దేనని చెప్పారు.కాంగ్రెస్ ప్రభుత్వం లో అన్ని వర్గాలు అసంతృప్తి మళ్ళీ కెసిఆర్ రావాలి కావాలని ప్రజలు కోరుకుంటున్నారు.ప్రతి వార్డ్ లో పార్టీ కార్యాలయాలు పార్టీ కార్యకర్తలకు,ప్రజలకు అందుబాటులో ఉంటామని తెలిపారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీలో పలువురు చేరారు.మహ్మమద్ ఇంతియాజ్, అజిమోద్దీన్,రెహాన్, ఆరిఫ్,మోహిన్,సల్మాన్,నవాజ్,ఖాజా పాషా,రహీం లకు పార్టీ కండువా కప్పి పార్టీ లో కి ఆహ్వానించారు.

# కాంగ్రెస్ నాయకుల వ్యాఖ్యలు అర్ధరహితం..

**-నెహ్రూ హాయంలోనే ఓట్ల చోరీ జరిగింది**

**-బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్**

**నేటి కేసరి జగిత్యాల ఆగస్టు 10**

గత ఎన్నికల్లో బీజేపీ ఓట్ల చోరికి పాల్పడిందని దానికి భారత ఎన్నికల సంఘం సహకరించిందని బీహార్ లో జరుగనున్న ఎన్నికల్లో ఓట్ల చోరికి పాల్పడి గెలవాలని చూస్తోందని కాంగ్రెస్ నాయకులు చేస్తున్న వ్యాఖ్యలు అర్ధరహితమని బిజెపి జగిత్యాల జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్ అన్నారు.ఎన్నికల నిర్వహణ పారదర్శకంగా ఉండాలని కేంద్ర ఎన్నికల సంఘం స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పేరిట బోగస్ ఓటర్లను ఏరివేసి ప్రజాస్వామ్య విలువలను కాపడానికి ప్రయత్నిస్తే ఓట్ల చోరీ జరిగింది అంటూ పార్లమెంటు సాక్షిగా ఎలాంటి ఆధారాలు లేకుండా విమర్శించడం సిగ్గుచేటని మర్రిపెల్లి సత్యమ్ విమర్శించారు. అసలైన ఓట్ల చోరీ నెహ్రూ హాయంలోనే జరిగిందని రాజ్యాంగ పరిషత్ లోని పదిహేను మందికి పన్నెండు మంది సర్దార్ పటేల్ కు మద్దతు తెలియజేయగా ముగ్గురు గైర్హాజర్ అయితే జీరో ఓట్లు వచ్చిన నెహ్రూ ఓట్ల చోరికి పాల్పడి ప్రధానమంత్రి అయ్యారని ఎద్దేవాచేశారు. హిందువులను కులాల పేరుతో విడగొట్టి ముస్లింలను,క్రైస్తవులను మతం పేరుతో కూడగొట్టి వారి ఓట్లను కొల్లగొట్టి భారతదేశాన్ని మూడు ముక్కలు చేసి బిజెపి మతతత్వ పార్టీ అని ముద్ర వేసి మత రాజకీయాలు చేసేది కాంగ్రెస్ పార్టీ యే అన్నారు. బిజెపి పార్టీ అధికారంలోకి వచ్చిన నుండి దేశం లో ఒక్క మతఘర్షణ జరిగినట్లు నిరూపించగలరా అని సవాల్ విసిరారు.బ్రిటీష్ వారిని తరిమికొట్టడంలో బీజేపీ ,ఆరెస్సెస్ ల పాత్ర లేదని కాంగ్రెస్ నాయకులు అవాకులు చవాకులు మాట్లాడుతున్నారని ఆరెస్సెస్ లేకుంటే ఈశాన్య రాష్ట్రాలు పాకిస్థాన్ లో కలిసేవి అన్న విషయం గుర్తుపెట్టుకోవాలని స్వాతంత్రానికి ముందు కాంగ్రెస్ అనేది రాజకీయ పార్టీ కాదని స్వాతంత్రం కోసం పోరాడే వ్యక్తుల సమూహం మాత్రమేనని అన్నారు.దేశ అభివృద్ధి ముక్త్ కాంగ్రెస్ తోనే సాధ్యమని అన్నారు.నెహ్రూ ,పటేల్,బోస్ ల చరిత్రను బీజేపీ కాలరాయలని



చూస్తోందని కాంగ్రెస్ నాయకులు చేస్తున్న వ్యాఖ్యలు అర్ధరహితమని భగత్ సింగ్,బోస్,పటేల్ ల జయంతి,వర్ధంతి కార్యక్రమాలకు కాంగ్రెస్ పార్టీ ఎందుకు దూరంగా ఉంటుందో సమాదానం చెప్పాలని డిమాండ్ చేశారు..ఈసమావేశంలో బిజెపి మండల అధ్యక్షుడు పల్లె మోహన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కొత్తూరి బాబు,సీనియర్ నాయకులు కడారి జనార్దన్, దళిత మోర్చా మండల అధ్యక్షులు తడగొండ శ్రీనివాస్,వనపర్తి లక్ష్మీ నారాయణ పాల్గొన్నారు..

## బోనమెత్తిన మొండికుంట మహిళలు!

**-వైభవంగా ఆషాడమాస బోనాలు.**

**నేటికేసరి: పినపాక నియోజకవర్గ ప్రతినిధి: ఆగస్టు: 10.**



అశ్వాపురం : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అశ్వాపురం మండలం, మొండికుంట గ్రామంలో ఆషాడ మాసం సందర్భంగా మహిళలు అత్యంత భక్తిశ్రద్ధలతో ,శివసత్తులు, డప్పుల చప్పుళ్లతో కోలాహలంగా మారిన మొండికుంట.ప్రతి ఏడాది గ్రామంలో ప్రతి ఇంటికి అష్టైశ్వర్యాలు ఇచ్చి కాపాడే ఇంటి దేవత ఊరి పొలిమేరలో ఉంటూ గ్రామాన్ని ఎలాంటి అంటువ్యాధులు ప్రబలకుండా గ్రామంలో ఉంటే ప్రతి చిన్న పెద్ద మహిళా ముతుకు ప్రజలను కాపాడే ముత్యాలమ్మ అమ్మవారిని శ్రావణ మాసంలో కూతురు ఇంటికి వచ్చినప్పుడు ప్రేమగా భోజనం పెట్టినట్లు అమ్మవారికి ప్రీతికరమైన భోజనం, చీర, సారెలు సమర్పిస్తారు. ఒక కుటుంబం తమ కుమార్తెను తమ ఇంటికి తిరిగి వస్తే ఎంత ప్రేమగా స్వాగతిస్తారో, అదే విధంగా, భక్తులు అమ్మవారికి ఆప్యాయత అనురాగాలతో సాంప్రదాయ రీతిలో ముత్యాలమ్మ వారి గుడిలో బోనాలు సమర్పిస్తారు. ఈ కార్యక్రమంలో మొండికుంట గ్రామంలో మహిళలు, విద్యార్థినిలు అధిక సంఖ్యలో పాల్గొని గ్రామ దేవత ముత్యాలమ్మ తమపై కృపా, కటాక్షం ప్రసాదించాలని వేడుకున్నారు.

## చదువుతో పాటు క్రీడల్లో పోటీ పడాలి

**-క్రీడల్లో రాణించే వారికి నా పూర్తి సహకారం ఉంటుంది..**



**సిద్దిపేట నేటి కేసరి 10**

రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ లో పతకాలు సాధించిన క్రీడాకారుల ను ఘనంగా సన్మానించిన మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు ఇటీవల హనుమకొండ & జనగామలో జరిగిన రాష్ట్రస్థాయి సబ్, జూనియర్ & సీనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్ లో సిద్దిపేట జిల్లా క్రీడాకారులు అద్భుతం గా రాణించారని ఈ సందర్భంగా క్యాంపు కార్యాలయం లో చిన్నారులను మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు అభినందించారు.ఈ సందర్భంగా మాట్లాడుతు చదువుతో పాటు క్రీడల్లో చిన్నతనం నుండే అలవార్చుకోవాలని, ఫోటి పడాలని కోరారు. క్రీడల్లో రాణించే క్రీడాకారులకు నా సంపూర్ణ సహకారం ప్రోత్సహం ఉంటుందన్నారు..ఈ సందర్భంగా అండర్ -12,18,20 పోటిల్లో రాణించిన క్రీడాకారులను హరీష్ రావు సన్మానించారు.గణేష్ ఎస్ డి ఏ ఏ) 10 కె ఎం రేస్ వాక్ బంగారు పతకంఓపెన్ విభాగంలో ఎండి అభిబ్ పుల్లూరు డెకథ్లాన్ బంగారు పతకం 5 కెఎం పరుగు పందెంలో కాంస్య పతకం అండర్ -18 ఉదయ్ కిరణ్ టీఎస్ డబ్ల్యూ ఆర్ ఎస్ కోహెడ హై జంప్ లో బంగారు పతకం అండర్-12 బాలుర విభాగంలో పునీత్ గౌడ్ టి ఎస్ డబ్ల్యూ ఆర్ ఎస్ కొండపాక లాంగ్ జంప్ బంగారు పతకం అండర్-8 యెషషివిని సిద్దిపేట స్టాండింగ్ బ్రాడ్ జంప్ బంగారు పతకం గ్యార.లీలా ఆనంద్ ఎస్ డి ఏ ఏ డెకతలోన్ లో సిల్వర్ పతకం జంగు.సాగర్ ఎస్ డి ఏ ఏ హై జంప్ లో సిల్వర్ పతకం గుగులోతు.సంతోష్డెకథ్లాన్ ఎస్ డి ఏ ఏ కాంస్య పతకం.బి.అభిషేక్ ఎస్ డి ఏ ఏ 4.100 రిలే లో బ్రంజ్ పతకం ఈ కార్యక్రమంలో పరమేశ్వర్,కర్రోళ్ల వెంకటస్వామి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్టంలో 141 మున్సిపల్ లో జగిత్యాల అభివృద్ధికి అత్యధిక నిధులు : జగిత్యాల శాసనసభ్యులు



**నేటి కేసరి జగిత్యాల ఆగస్టు 10 :**

రాష్ట్రంలో 141 మున్సిపల్ లో జగిత్యాలకు అభివృద్ధి పనులకు అత్యధిక నిధులు మంజూరయ్యాయని జగిత్యాల శాసనసభ్యులు సంజయ్ కుమార్ అన్నారు.జగిత్యాల పట్టణ 19, 26, 27 వార్డులలో 50 లక్షలతో సిసి రోడ్డు డ్రైనేజీ పనులకు ఆదివారం రోజున జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ భూమి పూజ చేశారు.ఎమ్మెల్యే మాట్లాడుతూజగిత్యాల కు ఇప్పటి వరకు 140 కోట్ల నిధులు మంజూరు స్టాంప్ డ్యూటీ 10 కోట్లు మొత్తం గా 150 కోట్లు జగిత్యాలకు మంజూరు చేయటం జరిగిందన్నారు.గతంలో 34 కోట్లు నేడు 20 కోట్లు మొత్తంగా 54 కోట్ల తో డబల్ బెడ్ రూం ఇండ్ల కు మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామన్నారు.ప్రణాళికలు కూడా చేయటం జరిగిందని తెలిపారు.డబల్ బెడ్ రూమ్ జగిత్యాల పట్టణ అభివృద్ధికి 60 కోట్లు సిద్ధంగా ఉన్నాయి అన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం లో అన్ని వర్గాల సంక్షేమం అభివృద్ధి కోసం కృషి చేస్తున్నామని తెలిపారు.మజీద్ అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయటం జరిగింది అని పూర్తి అయిన పనులకు చెక్కు కూడా రెండు రోజులో అందజేస్తామని అన్నారు.చింతకుంట స్మశాన వాటికలో రహదారి కూడా నిధులు మంజూరు చేస్తామని తెలిపారు. కుల మత బేదం లేకుండా అన్ని వర్గాల సంక్షేమం కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కట్టు బడి ఉందన్నారు.బీసీ రిజర్వేషన్ అమలుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ లు మెట్టబట్టి, గిరి నాగభూషణం, అడువాల జ్యోతి , మాజీ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, డి ఈ వరుణ్,ఏఈ లు అనిల్ శరన్ ,అబ్దుల్ ఖాదర్ ముజాహిద్,బాలే శంకర్,కౌన్సిలర్లు నారాయణ రెడ్డి ,రంగు మహేష్ రామకృష్ణారెడ్డి, ,రహీం , గౌస్, పూర?న్, జాఫర్, అంజాద్, ,మాజీ కౌన్సిలర్ లు,పట్టణ నాయకులు ,మున్సిపల్ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య పై ఆరోపణలు చేస్తే ఊరుకునేది లేదు.

**- మాల మహానాడు మహిళా నాయకురాలు**



**చిన్నశంకరంపేట, ఆగస్టు 10, నేటికేసరి**

ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య పై ఆరోపణలు చేస్తే ఊరుకునేది లేదని మాల మహానాడు చిన్నశంకరంపేట మండల నాయకురాలు ఎగ్గడి స్రవంతి బిక్షపతి చెరుకు శ్రీనివాస్ రెడ్డి పై మండిపడ్డారు. దళితులపై దాడులు జరిగితే స్పందించడం తెలియని వ్యక్తివీ ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ పై ఇష్టానుసారం మాట్లాడడం తగదని ఆమె అన్నారు. దళితులు అంటే చిన్న చూపుగా చూసి అనుచితంగా మాట్లాడితే ఊరుకునేది లేదని ఆమె అన్నారు.

## భాధిత కుటుంబానికి ఎల్ ఓ సి అంద చేసిన సిద్దిపేట నియోజిక ఇంచార్జి పూజల హరికృష్ణ

**-ఆపద కాలం లో అండగా నిలిచినా ఇంచార్జి హరికృష్ణ కి కృతజ్ఞతలు తెల్పిన భాధిత కుటుంబ సభ్యులు**

**-పేద ప్రజల ఆరోగ్యానికి ఆర్థిక భరోసా ముఖ్యమంత్రి సహాయ నిధిపూజల హరికృష్ణ**



**సిద్దిపేట నేటి కేసరి 10**

సిద్దిపేట నియోజకవర్గం పరిధిలో సిద్దిపేట పట్టణానికి చెందిన ఆడెపు నాగరాజు కుమా రుడు ఆడెపు సాయి చరణ్ నిమ్స్ అసపత్రిలో చికిత్స పొందుతున్నాడు ఈ నేపథ్యం లో ఆసుపత్రి ఖర్చులకు అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స కోసం సిద్దిపేట నియోజిక ఇంచార్జ్ దృషికి రావడంతో వెంటనే స్పందించి ఇంచార్జ్ మంత్రి వివేక్ వెంకట స్వామి సహాయం తో ముఖ్య మంత్రి సహాయ నిధి ద్వారా ఎల్ ఓ సి మంజూరు చేపించి 200000/-రెండు లక్షల విలువగల మంజూరు పత్రాలను లబ్ధిదారుల కుటుంబానికి అందజేశారు.ఈ సందర్భంగా హరికృష్ణ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నిరుపేదలకు వైద్య విషయంలో అన్ని విధాలుగా అండగా ఉంటుందని నా దృష్టికి వచ్చిన అనారోగ్య సమస్యల పట్ల నావంతు సహాయ సహకారం అందించే కృషి చేస్తానని తెలిపారు.నా నియోజిక ప్రజలందరికి విజ్ఞప్తి లక్షల రూపాయలతో ప్రైవేట్ ఆసుపత్రి లో చికిత్స పొంది ఆసుపత్రుల దోపడికి గురై అప్పుల పాలు కావద్దు విజ్ఞప్తి చేస్తూ ప్రభత్వ నిమ్స్ హాస్పిటల్ వెళ్లి నేను ఇచ్చే ఎల్ ఓ సి ద్వారా ఉచిత చికిత్స పొందాలని ఈ సందర్భంగా ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## ఆదర్శప్రాయుడు... వేములపల్లి సుబ్బారావు...

**-తల్లి తండ్రి లేని నిరుపేద విద్యార్థులకు నేనున్నానంటూ అభయ హస్తం అందిస్తున్న గీతాంజలి విద్యాసంస్థల చైర్మన్**

**-ఎందరినో విద్యార్థులను తీర్చిదిద్దిన మహానుభావుడు**

**-ఖానాపురం కాకతీయ కమ్మ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు**



**ఖానాపురం, నేటి కేసరి, నియోజకవర్గ ప్రతినిధి, ఆగస్ట్:10**

వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గం ఖానాపురం మండల కేంద్రంలో గీతాంజలి విద్యా సంస్థల చైర్మన్ వేములపల్లి సుబ్బారావు కు డాక్టరేట్ పొందిన సందర్భంగా కాకతీయ కమ్మ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా నర్సంపేట మార్కెట్ వైస్ చైర్మన్ శాఖమూరి హరిబాబు మాట్లాడుతూ... గత కొన్ని సంవత్సరాలుగా ఉపాధ్యాయ వృత్తిలో కొనసాగి తను పనిచేసిన ప్రభుత్వ పాఠశాలలో రిటైర్మెంట్ అనంతరం గీతాంజలి విద్యా సంస్థలను నెలకొల్పి పేద విద్యార్థులకు తల్లి, తండ్రి కోల్పోయిన విద్యార్థులకు తన వంతుగా పాఠశాలలో 10 వ తరగతి వరకు ఉచిత విద్యా అందిస్తూ ప్రజలకు ఎంతో ఎనలేని సేవ చేస్తున్నారని అన్నారు. నర్సంపేట ప్రభుత్వ పాఠశాలలో ఎమ్మెల్యే చేతుల మీదుగా విద్యార్థులకు క్రీడా దుస్తులు పంపిణీ చేశారని తెలిపారు . ఈ సందర్భంగా వేములపల్లి సుబ్బారావు మాట్లాడుతూ... తను చదువుకునే రోజుల్లో పెద్ద కుటుంబం అయినందున నలుగురు అన్నదమ్ములు ఉండటం చేత వెసులుబాటు లేక కుటుంబ పెద్ద వెంకటప్రసాదరావు తనని ఒక్కడినే 10 వ తరగతి వరకు చదివించగా మిగతా సోదరులు చదువులకు సహకరించగా కష్టపడి చదివి ఖానాపురం మండల కేంద్రంలో ప్రగతి గురుకుల విద్యాలయం ఏర్పాటు చేసి ఎంతోమంది విద్యార్థులను ప్రయోజకులను చేయడం జరిగిందని, తను శిక్షణ ఇచ్చినటువంటి విద్యార్థులు వివిధ రంగాలలో ఉన్నత స్థాయిలో నిలవడం విశేషమని తెలుపుతూ కష్టపడి ప్రభుత్వ ఉపాధ్యాయునిగా ఉద్యోగం సంపాదించి 20 సంవత్సరాలు ఉపాధ్యాయ వృత్తిలో ఎందరో విద్యార్థులను తీర్చిదిద్దడం జరిగిందని అన్నారు. అనంతరం స్కూల్ అసిస్టెంట్ గా రిటైర్మెంట్ తీసుకొని గీతాంజలి విద్యాసంస్థలు నెలకొల్పి ఉపాధ్యాయుని మనసు చాలా గొప్పదన్నదిగా తను చూసిన రోజులు మరే విద్యార్థికి రావద్దని భావించి తన పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థులకు, తల్లి తండ్రి కోల్పోయిన విద్యార్థులను ఆదరించి వారికి ఉచిత విద్యను అందించాలని లక్ష్యంగా విద్యాదానం చేయడం ప్రారంభించాను అన్నారు. మరియు సామాజిక విద్యతో పాటు తన వృత్తిలో భాగంగా ఎన్నో ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేసినప్పటికీ ప్రభుత్వ పాఠశాల అంటే ఇష్టంతో పాఠశాలలకు ఎన్నో సదుపాయాలు ఏర్పాటు చేసిన వ్యక్తిగా, మరియు రాబోయే రోజుల్లో తన సంపాదనలో కొంత భాగం పేద విద్యార్థులకు ఖర్చు చేయాలని, ప్రభుత్వ పాఠశాలలకు తన వంతు సహకారం ఎల్లప్పుడూ అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాకతీయ కమ్మ సంఘం అధ్యక్షుడు దేవినేని వేణు కృష్ణ , కార్యదర్శి మన్నెం సాంబశివరావు కోశాధికారి కొరిటాల శ్రీనివాస్, మాజీ అధ్యక్షుడు వేములపల్లి వెంకటప్రసాదరావు, పరుచూరి నరేంద్ర, కొమ్మినేని మోహన్ రావు, శాఖమూరి హరిబాబు, మరియు సంఘం సభ్యులు దేవినేని శ్రీనివాస్, నాదెళ్ల సురేష్, వేములపల్లి నవీన్, దేవినేని వేణుగోపాల్, యార్లగడ్డ పిచ్చేశ్వరరావు, యార్లగడ్డ గాంధీ, కొల్లి ఉమామహేశ్వరరావు, పరుచూరి రాజారావు, వీరమాచనేని అంకినీడు, గోనుగుంట్ల సుధాకర్ రావు, కోమటినేని కృష్ణ, శాఖమూరి సాంబశివరావు, శాఖమూరి ముఖేష్ చౌదరి, వల్లభనేని కిరణ్ పాల్గొనడం జరిగింది.

## వైభవంగా శ్రావణమాసం బోనాలు...!

**-అధిక సంఖ్యలో పాల్గొన్న మహిళలు,విద్యార్థినులు.**

**-బోనాలతో ఊరేగింపు.**

**-అత్యంత భక్తి శ్రద్దలతో గ్రామదేవతలకు పూజలు.**



**నేటికేసరి: పినపాక నియోజకవర్గ ప్రతినిధి: ఆగస్టు: 10.**

అశ్వాపురం: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం సీతారామపురం గ్రామంలో శ్రావణమాసం సందర్భంగా గ్రామంలో తమ గ్రామ దేవత ముత్యాలమ్మతల్లి దేవాలయాల్లో బోనాల మహోత్సవాలు ఆదివారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు పసుపు, కుంకుమలతో అందంగా అలంకరించిన బోనాలను నెత్తిన పెట్టుకుని ప్రదర్శనగా ఊరేగింపుగా దేవాలయానికి చేరుకున్నారు. బోనాల నైవేద్యాన్ని అమ్మవారికి సమర్పించి చల్లగా చూడాలని వర్షాలు కురిసి పాడిపంటలు బాగుండాలని మొక్కులు మొక్కుకున్నారు. ఎలాంటి అంటువ్యాధులు ప్రబలకుండా గ్రామ ప్రజలను కాపాడాలని,కోరిన కోర్కెలు తీరిన భక్తులు అమ్మవారికి చీర, సారెలతో పాటు కోళ్లు, జీవాలను బలి ఇచ్చి తమ మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం పెద్ద ఎత్తున ముత్యాలమ్మ తల్లి దేవాలయంలో మహిళలు విద్యార్థినులు అధిక సంఖ్యలో పాల్గొని ముత్యాలమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## జగిత్యాల తిప్పన్నపేటకు 16 కోట్లతో బ్లాక్ స్పాట్ రోడ్డు మంజూరు : జగిత్యాల ఎమ్మెల్యే



**నేటి కేసరి జగిత్యాల ఆగస్టు 10**

జగిత్యాల జిల్లా జగిత్యాల తిప్పనపేటకు 16 కోట్లతో బ్లాక్ స్పాట్ రోడ్డు మంజూరు చేయడం జరిగిందని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు. ఆదివారం రోజున జగిత్యాల అర్బన్ మండలం తిప్పన్న పెట్ గ్రామంలో 20 లక్షలతో ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ కార్యక్రమం లో భాగంగా నిర్మించిన పల్లె దవాఖాన ను జగిత్యాల శాసనసభ్యులు డా సంజయ్ కుమార్ ప్రారంభించారు.ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు 50 లక్షలతో వేయనున్న సీసీ రోడ్లు నిర్మాణానికి జగిత్యాల ఎమ్మెల్యే భూమి పూజ చేశారు. ఎమ్మెల్యే అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. శాసనసభ్యులు మాట్లాడుతూ జగిత్యాల అభివృద్ధి నిరంతర ప్రక్రియ అన్నారు.తిప్పన్న పెట్ జగిత్యాల పట్టణంలో శివారు గ్రామం కావడం తో త్వరిత గతిన అభివృద్ధి సాధ్యం అని తెలిపారు.గ్రామంలో లేఅవుట్ ప్రకారం నిర్మాణాలు చేపట్టాలని అన్నారు.చెరువుల అభివృద్ధికి కృషి చేస్తున్ననని తెలిపారు.శంకుల పల్లి 85 లక్షలతో డ్రైనేజీ నిర్మాణం చేపట్టి దశాబ్ద కాలాల సమస్య ను పరిష్కరించడం జరిగిందన్నారు.పల్లె దవాఖాన తో ప్రజలకు మెరుగైన వైద్యం అందుతుందన్నారు.జగిత్యాల నియోజకవర్గానికి అత్యధిక పల్లె దవాఖానలు మంజూరుజిల్లాకు 16 రాగా జగిత్యాల నియోజకవర్గంలో 14 దవాఖానాలు మంజూరు అయ్యాయి తెలిపారు.రాష్ట్రంలో జగిత్యాల కు అత్యధికంగా ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు 11 కోట్లు మంజూరు అయ్యాయి అన్నారు. ఈజీఎస్ నిధులు అత్యధిక మంజూరు అయ్యాయి.గ్రామాల్లో పనులు జరుగుతున్నాయి ముఖ్యమంత్రి సహకారం, అందరూ మంత్రుల,అధికారుల సహకారం తో జగిత్యాల అభివృద్ధి సాధ్యం అవుతుందన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు దామోదర్ రావు,ఎల్లారెడ్డి,బాల ముకుందం,నక్కల రవీందర్ రెడ్డి రౌతు గంగాధర్ ములసపు లక్ష్మీ ,మహేష్, నాదెం శంకర్,బక్కశెట్టి అంజన్న, బోలీశెట్టి గంగారెడ్డి,నీరటిగంగారెడ్డి, ఎమ్మార్వో శ్రీనివాస్,డి ఈ లు మిలింద్,రామారావు,ఎంపీఓ రవి బాబు, ప్రోగ్రామ్ ఆఫీసర్ శ్రీనివాస్,ఏఈ విజయ్,మాజీ ప్రజా ప్రతినిధులు,నాయకులు,గ్రామస్తులు,అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## తాటిపల్లిలో పలు అభివృద్ధి పనులకు భూమి పూజ చేసిన జగిత్యాల ఎమ్మెల్యే

**నేటి కేసరి జగిత్యాల ఆగస్టు 10**



జగిత్యాల జిల్లా రూరల్ మండలం తాటిపల్లి గ్రామంలో 27 లక్షలతో సిసి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసి, ఇటీవల 6 లక్షలతో వేసిన త్రాగునీటి పైప్లైన్ ను జగిత్యాల శాసన సభ్యులు డా.సంజయ్ కుమార్ ప్రారంభించారు. గ్రామంలో నూతనంగా నిర్మించనున్న శివాలయం నిర్మాణానికి ఎమ్మెల్యే భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# దళిత నాయకుడి పై దాడి చేసిన మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డిని వెంటనే అరెస్టు చేయాలి

## – బిడిఎస్ఎఫ్ డిమాండ్



**సిద్దిపేట నేటి కేసరి 10**

బీ డీ ఎస్ ఎఫ్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు దబ్బెట ఆనంద్ మాట్లాడుతూ ఈ నెల మూడున గజ్వేల్ లో జరిగిన రేషన్ కార్డుల పంపిణీ ప్రభుత్వ కార్యక్రమంలో అందరూ చూస్తుండగా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు కొమ్ము విజయ్ పై బహిరంగంగా కులం పేరుతో దూషించి దాడి చేయటం చాలా దుర్మార్గమని స్వతంత్రం వచ్చి 78 సంవత్సరాలు గడచిన దళితుల పై దాడులు ఆగటం లేదని గంటకు సగటున 14 మంది పై దాడులు జరుగుతున్నాయని గతంలో కూడా సిద్దిపేట జిల్లా కేంద్రంలో దళితుల పై వేధింపులు దాడులు అంతకంతకు పెరిగిపోతున్నాయని. వివిధ రాజకీయ పార్టీలో దళిత నాయకుల పాత్ర ఏంటో తేల్చుకోవాలని రాజకీయ పార్టీల్లో ఉన్నటువంటి దళిత ఎమ్మెల్యేలు మంత్రులు దళితుల దాడుల పై ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. అదేవిధంగా అగ్రవర్ణ పార్టీలు వారు గెలవడం కోసం వారు గద్దనెక్కడం కోసం. వారి జెండాలు మోయటం కోసం జైలు కొట్టడం కోసం వారికోసం ధర్నాలు,రాస్తారోకోలు చేయడం కోసం దళితులను వాడుకొని రాజకీయ పార్టీలో ఉన్నత స్థాయికి ఎదుగుతున్నారని. వారు మాత్రం ఉన్నత స్థాయిలో ఉంటున్నారని మా పిల్లలు మాత్రం మా కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని త్యాగాలు మాయి భోగాలు వారి వా అని అన్నారు. అదే రాజకీయ పార్టీల్లో దళిత వర్గాలకు సంబంధించిన నాయకులు ఎదుగుదలను ఓర్వలేక పరోక్ష,ప్రత్యక్ష దాడులకు పాల్పడుతూ అణగదొక్కే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. లోక్ సభ పక్ష నాయకుడు రాహుల్ గాంధీ రాజ్యాంగ పరిరక్షణ కోసం పోరాటం చేస్తున్న మనీ చెప్తున్న పార్టీలో దళితుల పై దాడులు జరుగుతే అదేవిధంగా సీఎం రేవంత్ రెడ్డి ఎందుకు స్పందించడం లేదు ఎందుకు చర్యతీసుకోవడం లేదని అన్నారు. నర్సారెడ్డిని పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని అన్నారు. అదేవిధంగా అంబేద్కర్ వ్రాసిన రాజ్యాంగం ఉన్నంతవరకు న్యాయ పోరాటం చేస్తామని అదేవిధంగా భవిష్యత్తులో మా ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల వాటా తేలబోతుందని అన్నారు. దళితులపై కపట ప్రేమ చూపుతున్న తూముకుంట నర్సారెడ్డి దళిత వర్గానికి వెంటనే బహిరంగంగా క్షమాపణ చెప్పాలని సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో ఎంక్వయిరీ చేసి అరెస్టు చేయాలని కోరారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

# పీ 4 పిచ్చిలో చంద్రబాబు

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అప్పుడప్పుడూ నేల విడిచి సాము చేయాలని ఉబలాటపడుతుంటారు. ఆయన అధికారంలోకి వచ్చిన ప్రతిసారీ తలమాసిన సలహాలు ఇవ్వడానికి ఎవరో ఒకరు తయారవుతారు. ఆచరణ సాధ్యం కాని ఇలాంటి ఆలోచనలంటే చంద్రబాబుకు మా చెడ్డ ఇష్టం. ఈ బలహీనతను గుర్తించిన కొందరు ప్రతి టర్మ్‌లో పక్కన చేరి దిక్కుమాలిన ప్రణాళికలు రూపొందించి ఆయనను అందులోకి లాగుతారు. దీంతో పుణ్యానికి పోతే పాపం ఎదురైనట్టు ఆయనకు రాజకీయంగా నష్టం జరుగుతుంది. ఏ నాయకుడైనా ప్రజల ఆలోచనలకు అనుగుణంగా నిర్ణయాలు తీసుకోవాలి గానీ, ప్రజలకు దూరమయ్యే సలహాలు, సూచనలు ఎవరు అందించినా పట్టించుకోకూడదు. జగన్‌రెడ్డి పాలనలో అష్టకష్టాలు పడి చివరకు జైలుకు కూడా వెళ్లిన చంద్రబాబు నాయుడు, ఏడాది క్రితం జరిగిన ఎన్నికల్లో అధికారంలోకి వచ్చారు. దీంతో గతంలో చేసిన పొరపాట్లను పునరావృతం కానివ్వనని, 1995–1999 మధ్య కాలంలో తాను ఎలా వ్యవహరించానో ఇకపై అలాగే వ్యవహరిస్తానని ఆయన నమ్మబలికారు. 1999ం–2004 మధ్య కీర్తి కండూతికి అలవాటు పడిన ఆయన సంస్కరణల పేరిట ప్రజలకు దూరమయ్యారు. ప్రజా నాయకుడిగా కాకుండా రాష్ట్రానికి సీఈవో అని పిలిపించుకోవడానికే ఇష్టపడ్డారు. దీంతో 2004లో అధికారం కోల్పోయిన ఆయన రాష్ట్ర విభజన తర్వాత 2014లో గానీ తిరిగి అధికారంలోకి రాలేకపోయారు. ఆ సమయంలో రియల్ టైం గవర్నెన్స్ అంటూ రాజకీయాలను విడిచిపెట్టి సమావేశాలు, సమీక్షలతో గడిపేశారు. ప్రత్యర్థుల రాజకీయ ఎత్తుగడలను పట్టించుకోలేదు. ఫలితంగా 2019లో 23 సీట్లకే పరిమితం అయ్యారు. జగన్మోహన్‌రెడ్డి స్వయంకృతాపరాధంతో 2024లో చంద్రబాబు కనీవినీ ఎరుగని మెజారిటీతో అధికారంలో వచ్చారు. ఈ పర్యాయం అయినా ఆయన ప్రాక్టికల్‌గా, రాజకీయ నాయకుడిగా మారి ప్రజా నాయకుడిగా గుర్తింపు పొందే ప్రయత్నం చేస్తారని అందరూ ఆశించారు. ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత గత అనుభవాలు మరచి ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ అంటూ ఊదరగొట్టారు. దీనిపై విమర్శలు రావడంతో ఈ మధ్యే తన ధోరణిని మార్చుకున్నారు. ఇంతలోనే ఆయన పీ–4 అంటూ కొత్త పల్లవి అందుకున్నారు. ఈ దిక్కుమాలిన సలహాను ఆయనకు ఎవరిచ్చారో తెలియదు గానీ 2029 నాటికి రాష్ట్రంలో పేదరికం లేకుండా పీ–4 విధానాన్ని అమలు చేస్తానని చంద్రబాబు చెబుతున్నారు. 2029 నాటికి రాష్ట్రంలో జీరో పావర్టీ తమ లక్ష్యమని ఆయన చెప్పుకొంటున్నారు. ఈ పథకంలో భాగంగా రాష్ట్రంలో ఉన్న 20 శాతం పేదలను రాష్ట్రంలో ఉన్న పది శాతం ధనవంతులు ఆదుకోవాలని, ఆయా కుటుంబాలను సదరు ధనవంతులు దత్తత తీసుకోవాలని ముఖ్యమంత్రి కోరుకుంటున్నారు. లబ్ధి పొందే కుటుంబాలను 'బంగారు కుటుంబాలు', దత్తత తీసుకొనే ధనికులను 'మార్గదర్శులు' అని ముద్దుగా పేర్లు పెట్టుకున్నారు. ఇప్పటి వరకు పది లక్షలా 92 వేల బంగారు కుటుంబాలను, లక్షా 67 వేల మంది మార్గదర్శులను గుర్తించినట్టు ప్రభుత్వం చెబుతోంది. దాతలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సహాయం చేయాల్సిన కార్యక్రమాన్ని ప్రభుత్వ కార్యక్రమంగా మార్చివేశారు. 2029 నాటికి రాష్ట్రంలో జీరో పావర్టీ అన్న లక్ష్యం ఆచరణ సాధ్యమా? అని కనీస ఆలోచన చేయకుండా మార్గదర్శులకు బలవంతంగా బాధ్యతలు అప్పగిస్తున్నారు.

### చెంపదెబ్బ.. గోడదెబ్బ!

పేదరికం లేని సమాజం ప్రపంచంలో ఎక్కడైనా ఉందా? ఉంటుందా? మన దగ్గర ఎలా సాధ్యం అన్న సందేహం ఎందుకు కలగలేదో తెలియదు. ప్రభుత్వాన్ని భ్రష్టుపట్టించే ఇలాంటి సలహాలు ఇచ్చినవారి జ్ఞానం ఏపాటిదో దీన్ని బట్టి అర్థమవుతోంది. 1995లో ముఖ్యమంత్రిగా అవకాశం వచ్చినప్పుడు చంద్రబాబు నాయుడు జన్మభూమి కార్యక్రమానికి అంకురార్పణ చేశారు. అప్పట్లో దీనికి మంచి స్పందన వచ్చింది. ఆయా గ్రామాల్లో పుట్టి పెరిగి ఉన్నత స్థానాలకు చేరినవారు ప్రేరణ పొంది తమ స్వగ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలకు తమ వంతు సహాయ సహకారాలు అందించారు. అప్పట్లో కేంద్ర ప్రభుత్వం 'కార్పొరేట్ సామాజిక బాధ్యత (సీఎస్ఆర్)' పథకాన్ని తీసుకురాలేదు. ఆ తర్వాత కార్పొరేట్ కంపెనీలు తమ లాభాల్లో రెండు శాతం మొత్తాన్ని కార్పొరేట్ సామాజిక బాధ్యత కింద ఎంపిక చేసిన కార్యక్రమాలకు విధిగా ఖర్చు చేయాలని కేంద్ర ప్రభుత్వం చట్టం చేసింది. దీంతో లాభాలు ఆర్జిస్తున్న కంపెనీలు, సంస్థలు తమ లాభాల్లో రెండు శాతాన్ని సమాజ హితం కోసం ఖర్చు చేస్తున్నాయి. ఇప్పుడు ఈ పథకం అమలులో ఉండగానే వ్యక్తులకు లబ్ధి చేకూర్చే పీ–4 పథకాన్ని చంద్రబాబుకు ఎవరు అంటగట్టారు? నిజానికి సీఎస్ఆర్ నిబంధన లేనప్పుడు కూడా మనసున్న దాతలు ముందుకు వచ్చి పేదలను ఆదుకున్నారు. విద్య–వైద్య రంగాలకు తమ వంతు సాయం చేసేవారు. దాతలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి చేయాల్సిన సహాయాన్ని నిర్బంధం చేయాలనుకోవడమే తప్పు. ప్రభుత్వం–ప్రైవేట్–ప్రజల భాగస్వామ్యంతో కూడినదే పీ–4. దీంతో ఇది కలగాపులగంగా మారింది. ముందుగా ఈ పథకం వల్ల ప్రభుత్వానికి రాజకీయంగా జరిగే నష్టం విషయానికి వద్దాం. రాష్ట్రంలో పేదరికంలో ఉన్న కుటుంబాల సంఖ్య ఎంత? అన్నది ప్రభుత్వం వద్ద సమాచారం లేదు. తెల్ల రేషన్ కార్డులను ప్రామాణికంగా తీసుకుంటే రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగులు, ఆదాయపు పన్ను కట్టే మరికొందరిని మినహాయిస్తే మిగతా అందరూ పేదరికంలో ఉన్నట్టే! వారందరికీ ప్రభుత్వం సంక్షేమ పథకాలను అందిస్తోంది. ఈ లెక్కన కనీసం కోటి కుటుంబాలను బంగారు కుటుంబాలుగా ఎంపిక చేయవలసి ఉంటుంది. ప్రస్తుతానికి పదకొండు లక్షల కుటుంబాలను గుర్తించినట్టు ప్రభుత్వం చెబుతోంది. అలా అయితే మిగతా 89 లక్షల కుటుంబాల పరిస్థితి ఏమిటి? వారంతా ప్రభుత్వానికి దూరం కారా? ఏ పథకాన్నయినా అందరికీ వర్తింపజేసినప్పుడే రాజకీయంగా ఫలితాలు లభిస్తాయి. అరకొరగా అమలు చేస్తే ప్రతికూల ఫలితాలు ఎదురవుతాయి. తాను స్వయంగా 250 బంగారు కుటుంబాలను కుప్పంలో దత్తత తీసుకుంటానని చంద్రబాబు చెప్పారు. అలా అయితే కుప్పం నియోజకవర్గంలో ఉన్న మిగతా పేద కుటుంబాలు కినుక వహించవా? కాగా, బంగారు కుటుంబాల ఎంపిక కూడా శాస్త్రీయంగా జరగడంలేదు. కొన్నిచోట్ల మార్గదర్శిగా గుర్తించిన వారికంటే అధిక ఆస్తులు కలిగి ఉన్న వారిని కూడా బంగారు కుటుంబాల జాబితాలో చేర్చారు. ఒక మార్గదర్శికి కొన్ని కుటుంబాల వంతున ప్రభుత్వం కేటాయిస్తుంది. బంగారు కుటుంబాల సంఖ్య పెరిగేకొద్దీ మార్గదర్శుల సంఖ్య కూడా పెరగాల్సి ఉంటుంది. దీంతో జిల్లా స్థాయి అధికారులకు మార్గదర్శుల సంఖ్య విషయంలో టార్గెట్ పెట్టారు. బంగారు కుటుంబాల ఎంపిక గందరగోళంగా ఉందనుకుంటే మార్గదర్శుల ఎంపికకు కూడా టార్గెట్లు విధించడంతో సహాయం చేయాలనుకున్న వారు కూడా ప్రభుత్వాన్ని తిట్టిపోస్తున్నారు. దీంతో ప్రభుత్వం పరిస్థితి 'చెంపదెబ్బ%–%గోడదెబ్బ'గా మారుతోంది. బంగారు కుటుంబంగా ఎంపిక కాని వారు ప్రభుత్వానికి శాపనార్థాలు పెట్టకుండా ఉంటారా? అదే సమయంలో తమను బలవంతంగా మార్గదర్శులుగా ఎంపిక చేయడాన్ని దాతలు కూడా ఆక్షేపిస్తున్నారు. మద్యం షాపులు నడిపే వారిని, చిన్నా చితకా వ్యాపారాలు చేసుకుంటున్న వారిని కూడా మార్గదర్శులుగా ఎంపిక చేస్తున్నారు. స్వచ్ఛందంగా సాగాల్సిన కార్యక్రమాలలో ప్రభుత్వం తలదూరిస్తే ఇలాగే ఏడుస్తుంది. బంగారు కుటుంబాల ఎంపిక బాధ్యతను గ్రామ సచివాలయాలకు కూడా అప్పగించారట. వారు తమ గ్రామంలో నిరుపేద కుటుంబాలు ఉన్నాయా అని పరిశీలించి ఎంపిక చేయకుండా ఎమ్మెల్యేల నుంచి వస్తున్న జాబితాలను పైస్థాయి అధికారులకు పంపుతున్నారు. ఇప్పటివరకు ఎంపికైన బంగారు కుటుంబాలలో 26 శాతం వరకు అనర్హులని ప్రాథమికంగా అంచనా వేస్తున్నారు. లోతుగా పరిశీలిస్తే ఇంకెంత మంది అనర్హులు తేలుతారో తెలియదు. లబ్ధిదారులుగా మారబోతున్న బంగారు కుటుంబాలకు ఏ అవసరాలు ఉంటాయో తెలుసుకోవడానికి ప్రాథమిక సర్వే చేయగా 31 శాతం మంది ఉద్యోగాలు కావాలని, 22 శాతం మంది వైద్య సహాయం కావాలని, 9 శాతం మంది వ్యాపారం చేసుకోవడానికి పెట్టుబడి కావాలని కోరగా, మిగతా వారు తమ కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకోవాలని కోరారు. అంటే, ఒక బంగారు కుటుంబం భారాన్ని మొత్తం మార్గదర్శి భరించాలన్నమాట. ఆర్థికంగా ఉన్నత స్థానంలో ఉన్నవారు పేదరికంలో ఉన్న తమ రక్తసంబంధీకులను కూడా పట్టించుకోని రోజులివి! ఏదైనా ఒక పథకానికి రూపకల్పన చేసే ముందు అది ఎంతవరకు ఆచరణ సాధ్యం? సదరు పథకం వల్ల ప్రజలకు జరిగే మేలెంత? ప్రభుత్వానికి రాజకీయంగా కలిగే ప్రయోజనం ఎంత? అని బేరీజు వేసుకోవాలి కదా? ప్రజలతో సంబంధం లేకుండా క్షేత్రస్థాయి పరిస్థితులు తెలియనివారు ఇచ్చే సలహాలను గుడ్డిగా ఆచరించి అమలు చేస్తే నష్టం తప్పదు. ఇటు పేదలను పూర్తి స్థాయిలో సంతృప్తిపరచలేని విధంగా, అటు మార్గదర్శులుగా ఎంపిక చేస్తున్న వారికి నిర్బంధంగా బాధ్యతలు అప్పగించడం వల్ల ఉభయభ్రష్టత్వం తప్పదు.

-ఎడిటర్

## ఆంజనేయ స్వామి దేవాలయ 12 వార్షికోత్సవంలో

### పాల్గొన్న హరీష్ రావు



**సిద్దిపేట నేటి కేసరి 10**

సిద్దిపేట పట్టణం లోని హరిప్రియ నగర్ శ్రీ అభయ ఆంజనేయ స్వామి దేవాలయ 12 వార్షికోత్సవం సందర్భంగా స్వామి ని దర్శించుకున్న మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు.

## మెట్టుపల్లి వ్యవసాయ మార్కెట్ గోదాంలో భారీ అగ్ని ప్రమాదం



**నేటి కేసరి జగిత్యాల ఆగస్టు 10**

:జగిత్యాల జిల్లా మెట్టుపల్లి వ్యవసాయ మార్కెట్ గోదాంలో భారీ అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. గోదాం ఇంచార్జ్ బూరం సురేష్ తెలిపిన వివరాల ప్రకారం, ఆదివారం ఉదయం సుమారు 10 గంటల సమయంలో మెట్టుపల్లి వ్యవసాయ మార్కెట్ యార్డ్లోని 5వ గోదాంలో మంటలు చెలరేగాయి. స్థానికులు సమాచారమిచ్చిన వెంటనే సురేష్ పోలీసులకు, అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. దీంతో మూడు ఫైర్ ఇంజన్లతో మంటలను ఆర్పే ప్రయత్నం కొనసాగుతోంది. గోదాంలో వాడకానికి పనికిరాని దాదాపు రూ.9 లక్షల విలువైన గన్నీ సంచులు ఉండగా, వాటిలో సుమారు 10 వేల గన్నీ సంచులు ఉపయోగించదగినవిగా ఉన్నాయని అధికారులు తెలిపారు. ఈ ఘటనలో భారీ నష్టం జరిగే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. అగ్ని ప్రమాదానికి గల కారణాలు స్పష్టంగా తెలియరాలేదు. గోదాంలోని ఒక కిటికీ తెరిచి ఉండటం వల్ల తాగుబోతుల పనేమో, ఇతర కారణమేమో అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఘటనా స్థలానికి చేరుకున్న మెట్టుపల్లి డీఎస్పీ రాములు పరిస్థితిని పరిశీలిస్తున్నారు.



## బోనమెత్తిన మొండికుంట మహిళలు!

### – వైభవంగా ఆషాడమాస బోనాలు.

**నేటికేసరి: పినపాక నియోజకవర్గ ప్రతినిధి: ఆగస్టు: 10.**

అశ్వాపురం :భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అశ్వాపురం మండలం, మొండికుంట గ్రామంలో ఆషాడ మాసం సందర్భంగా మహిళలు అత్యంత భక్తిశ్రద్ధలతో ,శివసత్తులు, డప్పుల చప్పుళ్లుతో కోలాహలంగా మారిన మొండికుంట.ప్రతి ఏడాది గ్రామంలో ప్రతి ఇంటికి అష్టైశ్వర్యాలు ఇచ్చి కాపాడే ఇంటి దేవత ఊరి పొలిమేరలో ఉంటూ గ్రామాన్ని ఎలాంటి అంటువ్యాధులు ప్రబలకుండా గ్రామంలో ఉంటే ప్రతి చిన్న పెద్ద మహిళా ముతుకు ప్రజలను కాపాడే ముత్యాలమ్మ అమ్మవారిని శ్రావణ మాసంలో కూతురు ఇంటికి వచ్చినప్పుడు ప్రేమగా భోజనం పెట్టినట్లుఅమ్మవారికి ప్రీతికరమైన భోజనం, చీర, సారెలు సమర్పిస్తారు. ఒక కుటుంబం తమ కుమార్తెను తమ ఇంటికి తిరిగి వస్తే ఎంత ప్రేమగా స్వాగతిస్తారో, అదే విధంగా, భక్తులు అమ్మవారికి ఆప్యాయత అనురాగాలతో సాంప్రదాయ రీతిలో ముత్యాలమ్మ వారి గుడిలో బోనాలు సమర్పిస్తారు. ఈ కార్యక్రమంలో మొండికుంట గ్రామంలో మహిళలు, విద్యార్థినిలు అధిక సంఖ్యలో పాల్గొని గ్రామ దేవత ముత్యాలమ్మ తమపై కృపా, కటాక్షం ప్రసాదించాలని వేడుకున్నారు.

# పాలస్తీనాపై ఇజ్రాయిల్ దాడులు ఆపాలి!

## – అఖిలపక్ష పార్టీలు, ప్రజాసంఘాల డిమాండ్.

**నేటికేసరి: పినపాక నియోజకవర్గ ప్రతినిధి: ఆగస్టు: 10.**




మణుగూరు: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మణుగూరులో పాలస్తీనా పై ఇజ్రాయిల్ దాడులు వెంటనే ఆపాలని అఖిలపక్ష పార్టీలు, ప్రజా సంఘాలు డిమాండ్ చేశాయి. ఆదివారం సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ (ప్రజాపందా) ఆధ్వర్యంలో మణుగూరు లోని మౌనిక రెస్టారెంట్ పైన హాల్లో పాలస్తీనా పై ఇజ్రాయిల్ దాడులను నిరసిస్తూ జరిగిన అఖిలపక్ష పార్టీలు, ప్రజాసంఘాల రౌండ్ టేబుల్ సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాలస్తీనా పై ఇజ్రాయిల్ అమానుషంగా దాడులు చేస్తూ, మారణ హోమం సృష్టిస్తూ, పాలస్తీనీయుల జాతి హననానికి పూనుకున్నదని, దానిలో భాగంగానే పిల్లలు, వృద్ధులు, మహిళలు అనే తేడా లేకుండా సామాన్య ప్రజలను విచక్షణారహితంగా చంపుతూ, ఆహారం, మందులు అందకుండా చేసి అమానుషంగా ప్రవర్తిస్తుందన్నారు. ఇది దుర్మార్గమైన చర్య అన్నారు. పాలస్తీనా పై ఇజ్రాయిల్ దాడులను ప్రతి ఒక్కరూ ఖండించాలన్నారు. తమ జాతి రక్షణ కోసం, తమ దేశ రక్షణ కోసం పోరాడుతున్న పాలస్తీనాకు సంఘీభావం తెలపాలన్నారు. పాలస్తీనీయుల జాతి హననాన్ని ఆపాలని, ప్రపంచ శాంతిని కాపాడాలని, అమెరికా భారత్ పై సుంకాలు విధించడాన్ని ఆపాలని డిమాండ్ చేశారు. ఈ అంశాలపై మణుగూరులో ఒక ర్యాలీ చేయాలని ఆలోచన చేయడం జరిగిందని, ఇందుకోసం రేపు అనగా 11. 8. 2025 సాయంత్రం నాలుగు గంటలకు మణుగూరులో స్నేహ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో అన్నిపార్టీలు, ప్రజాసంఘాల తోటి విస్తృతస్థాయి సమావేశ0 జరిపి నిర్ణయం తీసుకోవాలని, నిర్ణయించడం జరిగిందన్నారు.

ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్(ప్రజాపందా) నాయకులు ఆర్. మధుసూదన్ రెడ్డి,బి ఆర్ ఎస్ నాయకులు కుంట.లక్ష్మణ్, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు సాగర్ అన్న, సిపిఐ నాయకులు గడ్డం. వెంకటేశ్వర్లు, టిడిపి నాయకులు వట్టం. నారాయణ, వాసిరెడ్డి చలపతిరావు, ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టి యు సి ఐ) నాయకులు మల్లెల. రామయ్య, పి. సంజీవరెడ్డి, ఐ ఎఫ్ టి యు నాయకులు ఎం.నాగేశ్వరరావు, పి. నాగర్జున, మణుగూరు మండల ముస్లిం మిల్లత్ కమిటీ నాయకులు ఎండి. సిరాజ్ పాషా, ఎండి. బాబా, జమాతే ఇస్లామిక్ హింద్ నాయకులు ఎండి రఫీ, ప్రజాస్వామిక వాది సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# దొమ్మరి వాగు పై బ్రిడ్జి నిర్మాణం - కాలువ మరమ్మత్తులు వెంటనే చేపట్టాలి: రైతుల విజ్ఞప్తి

**-రైతుల కష్టాలపై వినతిపత్రం - మంత్రి వివేక్‌కి గ్రామాల అభ్యర్థన, -వర్షంలో వాగు దాటలేక ఇబ్బందులు**

**- బ్రిడ్జి నిర్మాణం తప్పనిసరి, -లేమూరు చెరువు కాలువ పునరుద్ధరణతో రెండో పంట సాధ్యం**

**-500 ఎకరాల పంటలకు ప్రాణాధారం - చెరువు, కాలువలు బాగుచేయాలి**





**నేటి కేసరి మంచిర్యాల ఆగస్టు 10**

మందమర్రి మండలంలోని వెంకటాపూర్ గ్రామపంచాయతీ పరిధిలో, దొమ్మరి వాగుపై బ్రిడ్జి నిర్మాణం మరియు పొన్నారం-వెంకటాపూర్ గ్రామాలకు నీటివనరుగా ఉన్న లేమూరు చెరువు కాలువ మరమ్మత్తుల కోసం ఈరోజు గ్రామ రైతులు కలిసి తెలంగాణ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి, చెన్నూరు నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ వివేక్ వెంకటస్వామి గారికి వినతిపత్రం అందజేశారు.

**బ్రిడ్జి లేక ఇబ్బందులు**

వెంకటాపూర్ గ్రామంలోని దొమ్మరి వాగుపై ఇప్పటివరకు బ్రిడ్జి నిర్మించకపోవడం వల్ల వర్షాకాలంలో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సుమారు వెయ్యి మంది రైతులు 500 ఎకరాల పొలాలకు వెళ్లే ఈ మార్గం వాగు పైగా ఉంటుంది. వర్షం పడినప్పుడు వాగులో నీరు పెరగడంతో రైతులు పొలం పనులకు వెళ్లలేకపోతున్నారు. పంటకు అవసరమైన విత్తనాలు, వడ్ల బస్తాలు, యూరియా, ఇతర వ్యవసాయ సామాగ్రి తీసుకెళ్లడం కూడా కష్టమవుతోంది. ఈ సమస్యను దృష్టిలో ఉంచుకొని, వెంటనే బ్రిడ్జి నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని వారు మంత్రివర్యులను కోరారు.

**లేమూరు చెరువు కాలువ సమస్యలు**

పొన్నారం మరియు వెంకటాపూర్ గ్రామాలకు ప్రధాన సాగునీటి వనరైన లేమూరు చెరువు, గత కొన్నేళ్లుగా మరమ్మత్తులు చేయకపోవడంతో పంటల ఉత్పత్తి ప్రభావితం అవుతోంది. చెరువు కింద 500 ఎకరాల పొలాలు సాగు చేస్తున్నారు. కాలువ సరిగా లేకపోవడంతో వర్షాకాల పంటకే పరిమితం అవుతున్నారుబీ రబీ పంట సాగు చేయలేక రైతులు నష్టపోతున్నారు.

**రైతులు తమ వినతిపత్రంలో ఈ కింది సూచనలు చేశారు:**

1. కాలువ పొడవును పెంచి, నూతనంగా నిర్మించాలి.
2. తూము నుండి నీరు వదిలినప్పుడు వృథా కాకుండా, కాలువ చివరి వరకు గట్టిగా కట్టాలి.
3. రెండవ తూముకి గేటు సరిగా అమర్చాలి, తద్వారా నీరు సమానంగా పొలాలకు చేరుతుంది.
4. చెరువు కిందఉన్న రెండుతుమ్ములకూ మరమ్మత్తులు చేయాలి.

**రైతుల ఏకగ్రీవ విజ్ఞప్తి**

ఈ రెండు సమస్యల పరిష్కారం కోసం మంత్రి సహకారం అవసరమని రైతులు కోరారు. బ్రిడ్జి నిర్మాణం, చెరువు కాలువ పునరుద్ధరణ జరిగితే, పంటల దిగుబడి పెరగడమే కాకుండా గ్రామ ఆర్థిక పరిస్థితి కూడా మెరుగుపడుతుందని రైతులు తెలిపారు. వంజరీ వెంకటేష్, రెడ్డి రాజుల సాయికిరణ్, కంది ప్రదీప్ కుమార్, గంజి రాజేష్, సిద్ధన లక్ష్మణ్, మాసు రమేష్, మనుబోతుల రమేష్, సురిమిల్ల రామకృష్ణ తదితరులు ఈ వినతిపత్ర సమర్పణ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## కమిషనరేట్ పరిధిలో సర్ప్రైజ్ వాహనాల తనిఖీలు

**-జిల్లా వ్యాప్తంగా డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు 76 నమోదు చేయడం జరిగింది**



**సిద్దిపేట నేటి కేసరి 10**

విత్‌ౌట్ నెంబర్ ప్లేట్స్, త్రిబుల్ రైడింగ్, అధిక వేగంత వాహనాలు నడిపే వారిపై, డ్రైవింగ్ లైసెన్స్ లేని వారిపై, సరియైన ధ్రువపత్రాలు లేని వారిపై, ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనలు పాటించని వారిపై ఎం వి యాక్ట్ ప్రకారం 425 కేసులు నమోదు చేయడం జరిగింది. అనుమానాస్పదం గా కనబడిన వ్యక్తుల యొక్క ఫింగర్ ప్రింట్ ను ఫింగర్ ప్రింట్ డివైస్ ద్వారా చెక్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్మాట్లాడుతూ సిద్దిపేట పోలీస్కమిషనరేట్ పరిధిలో రాజీవ్ రహదారిపై మరియు ఇతర రహదారుల పై శనివారం రోజు సాయంత్రం నుండి రాత్రి వరకు ప్రత్యేకంగా వాహనాల తనిఖీ నిర్వహించడం జరిగింది. వాహనాల తనిఖీలలో డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేయడం జరిగింది, రోడ్డు ప్రమాదాల నివారణ గురించి మరియు డ్రగ్స్ మరియు ఇతర మత్తు పదార్థాలు అక్రమ రవాణా నివారించడం గురించి అంశాలను దృష్టిలో ఉంచుకొని జిల్లా వ్యాప్తంగా వాహనాల తనిఖీ నిర్వహించడం జరిగిందన్నారు. తరచుగా సర్ప్రైజ్ వాహనాల తనిఖీ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడపవద్దని ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనలు పాటించి వాహనాలు నడిపి క్షేమంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా పోలీసు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## బోనం ఎత్తిన బీమునిగుండం...!

**-అంగరంగ వైభవంగా భక్తిశ్రద్ధలతో అమ్మవారికి బోనాలు చెల్లింపు.**




**నేడికేసరి: పినపాక నియోజకవర్గ ప్రతినిధి: ఆగస్టు: 10**

అశ్వాపురం : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అశ్వాపురం మండలంలో భీముడు గుడం కూతురులో కొనసాగుతున్న శ్రావణమాస ఉత్సవాలు. మల్లొచ్చే ఏడు వరకు మా కుటుంబాలను మా పాడిపంటలతో సల్లగా దీవించు తల్లి అంటూ బోనాలు చెల్లించిన మహిళలలు. బీమునిగుండం లో బోనాల పండుగ సందర్భంగా ఎంతో వైభవంగా భక్తిశ్రద్ధలతో మా కుటుంబాలను మా పాడి పంటలను కాపాడు తల్లి అంటూ మహిళలు బోనాలు ఎత్తుకొని పొలిమేరలో ఉన్న ఆ ముత్యాలమ్మ అమ్మవారికి బోనాలు చెల్లించారు. మహిళలు ఈ కుండలను తమ తలపై మోసుకెళ్ళి, ముత్యాలమ్మ దేవాలయం వద్ద ఉన్న మాతృదేవికి గాజులు మరియు చీరలతో సహా బోనం సమర్పణ చేస్తారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ దేవత అయిన ముత్యాలమ్మ మా గ్రామానికి ఎలాంటి అంటువ్యాధులు సభలకొండ చూసుకోవాలని, బోనలులో మైసమ్మ, పోచమ్మ, యెల్లమ్మ, డోక్కలమ్మ, పెడమ్మ, పోలరమ్మ, అంకలమ్మ, మరేమ్మ, నూకలమ్మ మొదలైన వివిధ రూపాల్లో ఆరాధించడం జరుగుతుంది . ఈ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ సర్పంచ్ మర్రి మల్లారెడ్డి గ్రామ పెద్దలు కొల్లు ఉప్పల్ రెడ్డి మిట్ట కంటి వెంకట్రెడ్డి సోమ వెంకటరెడ్డి,మర్రి వెంకటరెడ్డి,మహిళలు మర్రి సంధ్య,ఆకిటి శ్రీలత,శోభ,శశిరేఖ,శ్వేత,మంగమ్మ,పుష్పలత,స్వరూప తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల గుండెల్లో నిలిచేది గులాబీ జెండానే

**-కెసిఆర్ నాయకత్వం లో అన్ని వర్గాలకు న్యాయం**

**-అభివృద్ధి సంక్షేమం లో తెలంగాణ రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలిపాం**

**-కాంగ్రెస్ ప్రభుత్వం లో అన్ని వర్గాలు అసంతృప్తి**

**-మళ్ళీ కెసిఆర్ రావాలి. కావాలని ప్రజలు కోరుకుంటున్నారు**



**సిద్దిపేట నేటి కేసరి 10**

ప్రతి వార్డ్ లో పార్టీ కార్యాలయాలు పార్టీ కార్యకర్తలకు, ప్రజలకు అందుబాటులో ఉంటాం. 20 వార్డ్ లో కాంగ్రెస్ పార్టీ నుండి బిఆర్ఎస్ పార్టీ లో చేరికలు. సిద్దిపేట పట్టణం లోని 20 వార్డ్ లో పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు. తెలంగాణ రాష్ట్ర ప్రజలు లకెసిఆర్ రావాలని కోరుకుంటున్నారని మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు. సిద్దిపేట పట్టణం లో 20 వార్డ్ లో పార్టీ కార్యాలయం ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రజల గుండెల్లో నిలిచేది గులాబీ జెండానే అని, కెసిఆర్ నాయకత్వంలో అన్ని వర్గాలకు న్యాయం జరిగిందన్నారు. అభివృద్ధి సంక్షేమం లో తెలంగాణ రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలిపిన ఘనత కెసిఆర్ దేనని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం లో అన్ని వర్గాలు అసంతృప్తి మళ్ళీ కెసిఆర్ రావాలి కావాలని ప్రజలు కోరుకుంటున్నారు. ప్రతి వార్డ్ లో పార్టీ కార్యాలయాలు పార్టీ కార్యకర్తలకు,ప్రజలకు అందుబాటులో ఉంటామని తెలిపారు. ఈ సందర్భంగా బి ఆర్ ఎస్ పార్టీ లో పలువురు చేరారు. మహ్మమద్ ఇంతియాజ్, అజిమోద్దీన్,రెహాన్,ఆరిఫ్,మోహిన్,సల్మాన్,నవాజ్,ఖాజా పాషా,రహీం లకు పార్టీ కండువా కప్పి పార్టీ లో కి ఆహ్వానించారు.



## నూతన వస్త్రలంకరణ కార్యక్రమంలో పాల్గొన్న టిపిసిసి డెలిగేట్ సుజిత్ రావు



**నేటి కేసరి జగిత్యాల ఆగస్టు 10**

మెట్ పల్లి పట్టణం లో విదిత్ రెడ్డి గార్డెన్స్ లో ఆదివారం రోజున మెట్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ మేన అల్లుడి కుమారుడు,కూతురి నూతన వస్త్రాలంకరణ కార్యక్రమంలో టీపీసీసీ డెలిగేట్ సుజిత్ రావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కిసాన్ సేల్ రాష్ట్ర జాయింట్ కోఆర్డినేటర్ వాకిటి సత్యం రెడ్డి,టీపీసీసీ ఫిషర్మెన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రుత్త నారాయణ, మెట్ పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఖుతుబ్బుదిన్ పాషా, కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అందే మారుతి, మల్లాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్ముల చిన్నారెడ్డి, జిల్లా యూత్ కాంగ్రెస్ మీడియా కోఆర్డినేటర్ కూన రాకేష్,జిల్లా కిసాన్ సేల్ ప్రధాన కార్యదర్శి గజ్జి రమేష్,కోరుట్ల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కోడిమ్యాల దీపక్ రాజ్,వెంకట గిరి,కల్లెడ గంగాధర్,యండి జాఫర్,మామిడి రాజశేఖర్ రెడ్డి, మిట్టపల్లి మహేష్,బైండ్ల శ్రీకాంత్, శంకర్, సమీర్ సర్కార్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## చలో వరంగల్...

**- తెలంగాణ ఉద్యమకారుల జగిత్యాల జిల్లా చైర్మన్ జవ్వాజి శంకర్**



**నేటి కేసరి జగిత్యాల ఆగస్టు 10**

ఈనెల 11 వ తారీకు సోమవారం రోజున తెలంగాణ ఉద్యమకారుల ఆత్మగౌర మహా పాదయాత్రను రాష్ట్ర చైర్మన్ డాక్టర్ చీమ శ్రీనివాస్ పిలుపుమేరకు జగిత్యాల జిల్లా ఉద్యమకారులందరూ ఆత్మగౌరవ మహా పాదయాత్రను విజయవంతం చేయాలని జగిత్యాల జిల్లా ఉద్యమకారుల చైర్మన్ జువారి శంకర్ పిలుపునిచ్చారు. గ్రామ స్థాయి నుండి జిల్లా జిల్లాస్థాయి వరకు ఆత్మగౌరవ పాదయాత్రను విజయవంతం చేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీ గత అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ప్రభుత్వం ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని జవ్వాజి శంకర్ కోరారు. ఈ కార్యక్రమానికి ప్రతి ఉద్యమకారుడు తనదిగా భావించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జగిత్యాల జిల్లా ఉద్యమకారుల చైర్మన్ జువ్వాజి శంకర్ పిలుపునిచ్చారు.

## 24 గంటల్లో కేసు ఛేదించిన పోలీసులు

**-దొంగ పట్టివేత - 13 తులాల బంగారం స్వాధీనం**

**-సీసీ కెమెరాలు నేరాల నియంత్రణలో కీలకం**







**నేటి కేసరి మంచిర్యాల ఆగస్టు 10**

మంచిర్యాల జిల్లా రామకృష్ణాపూర్‌లో జరిగిన దొంగతనం కేసును పోలీసులు కేవలం 24 గంటల్లోనే ఛేదించారు. బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్ తెలిపిన వివరాల ప్రకారం, ఆగస్టు 8న వరలక్ష్మి వ్రతం సందర్భంగా పద్మావతి కాలనీలోని మేకల రాజయ్య ఇంటి నుండి 13 తులాల బంగారు ఆభరణాలు దొంగతనానికి గురయ్యాయి. సీసీ కెమెరాల ఫుటేజీ ఆధారంగా నిందితుడిని గుర్తించిన పోలీసులు, ఆగస్టు 10న అమ్మాగార్డెన్ ప్రాంతంలో పట్టుకున్నారు. అరెస్టైన వ్యక్తి జాడి సురేష్ (28, రాజీవ్ నగర్, మంచిర్యాల)పై గతంలో ఐదు కేసులు ఉన్నట్లు వెల్లడైంది. అతని వద్ద నుండి మొత్తం బంగారం స్వాధీనం చేసి కోర్టుకు తరలించారు. ఏసీపీ రవికుమార్ మాట్లాడుతూ, “సీసీ కెమెరాలు నేరాల నియంత్రణలో కీలకం. ప్రతి ఇంటి వద్ద, వ్యాపార కేంద్రాల వద్ద నాణ్యమైన కెమెరాలు ఏర్పాటు చేయాలి” అని ప్రజలకు సూచించారు. కేసు ఛేదనలో ప్రతిభ చూపిన సీఐలు, ఎస్ఐలు, కానిస్టేబుళ్లను ఏసీపీ ప్రత్యేకంగా అభినందించి రివార్డులు అందజేశారు.

# కేబీఆర్ పార్కు చుట్టూ రెండు ప్యాకేజీలుగా పనులు




**హైదరాబాద్ – నేటి కేసరి ప్రతినిధి**

రాష్ట్ర రాజధానిలో ప్రభుత్వం చేపట్టిన 'హైదరాబాద్ సిటీ ఇన్నోవేటివ్ ట్రాన్స్‌ఫర్మేటివ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ (హెచ్–సిటీ)' ప్రాజెక్టుల్లో కీలక అడుగు పడింది. కేబీఆర్ పార్కు చుట్టూ స్టీల్ వంతెనలు, అండర్‌పాసల నిర్మాణానికి మూడు సంస్థలు ముందుకు వచ్చాయి. రూ.580 కోట్లతో ప్యాకేజీ–1లో భాగంగా జూబ్లీ చెక్‌పోస్ట్, కేబీఆర్ పార్కు ప్రవేశ ద్వారం, ముగ్ధ జంక్షన్ల వద్దబీ రూ.510 కోట్లతో ప్యాకేజీ–2లో భాగంగా జూబ్లీహిల్స్ రోడ్ నంబరు–45, ఫిల్మ్‌నగర్, మహారాజ అగ్రసేన్, క్యాన్సర్ ఆస్పత్రి జంక్షన్ల వద్ద ప్రాజెక్టుల కోసం ఫిబ్రవరి 22న జీహెచ్‌ఎంసీ టెండర్ నోటిఫికేషన్ ఇచ్చింది. బుధవారం సాయంత్రం గడువు ముగియగా.. బల్దియా అధికారులు టెండర్ బాక్స్ తెరిచారు. ఎం.వెంకట్‌రావు(ఎంవీఆర్), మెగా ఇంజనీరింగ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ (ఎంఈఐఎల్), నాగార్జున కన్‌స్ట్రక్షన్ కంపెనీ(ఎన్‌సీసీ) బిడ్ వేశాయి.సాంకేతిక, ఫైస్ బిడ్ పరిశీలన ప్రారంభమైంది. కాగా, సాంకే తికంగా ఆయా సంస్థలకు ప్రాజెక్టులు నిర్మించే అర్హత ఉందా..? అన్నది మొదట పరిశీలిం చనున్నారు. అనంతరం అర్హత ఉన్న సంస్థల్లో తక్కువ కోట్ చేసిన రెండు సంస్థలను ఎంపిక చేసి.. కమిషనర్ ఆఫ్ టెండర్స్ (సీవోటీ)కు పంపుతారు. సీవోటీ గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన తర్వాత వివరాలు ప్రభుత్వానికి వెళ్తాయి. సర్కారు ఆమోదం అనంతరం ఏజెన్సీతో ఒప్పందం కుదుర్చుకుంటారు. ఈ ప్రక్రియ పూర్తయ్యేందుకు నెలన్నర నుంచి రెండు నెలలు పడుతుందని అధికార వర్గాలు చెబుతున్నాయి. ఆ లోపు పార్కు చుట్టూ ఆస్తుల సేకరణ ప్రక్రియను పూర్తి చేయాలని జీహెచ్‌ఎంసీ భావిస్తోంది.

# నాలుగు బోర్లున్నా ట్యాంకర్ నీళ్లే దిక్కు..

## పంటను కాపాడుకునేందుకు రైతన్న కష్టాలు



**రంగారెడ్డి:** రంగారెడ్డి జిల్లా యాచారం మండలంలోని చింతపట్ల గ్రామానికి చెందిన రైతు ఇటికాల వెంకట్‌రెడ్డి తన పంటను కాపాడుకునేందుకు నిత్యం నానా అవస్థలు పడుతున్నాడు. తన పొలంలో నాలుగు బోర్లున్నపట్టికి తన సాగు ప్రశ్నార్థకంగా మారింది. నాలుగు బోర్లలో ఇప్పటికే ఇటీవల కాలంలోనే మూడు బోర్లు పూర్తిగా వట్టి పోయినవి. ఒక బోరు మాత్రం ఆపుతూ అంతంత మాత్రంగానే పోస్తున్నది. తనకున్న 12 ఎకరాల పొలానికిగాను పంటకు నీరందుతుందో లేదోననే సందేహంతో 6 ఎకరాల పొలంలో యాసంగిలో వరిపంటను సాగు చేశాడు. మొదట్లో పంట బాగానే ఉన్నప్పటికి మండలంలో నెలకొన్న కరువులో భాగంగా ఇటీవలే అతని బోర్లు అడుగంటి పోయాయి. ఉన్న ఒక్క బోరుతో పంట తడారకపోవడంతో మండుతున్న ఎండలకు క్రమంగా ఎండి పోవడం మొదలైంది. దీంతో రైతు చేసేదేమిలేక కళ్లముందు ఎండిపోతున్న పంటను కాపాడుకునేందుకు సాహసం చేశాడు. ఒక్కో ట్యాంకరు నీటికి రూ.1000 ఖర్చు చేసి నీటి ట్యాంకర్ ద్వారా పంట చేనుకు నీరందించడం మొదలు పెట్టాడు. చేతి కొచ్చిన పంటను పొట్ట దశలో ఎండి పోకుండా రోజుకు నాలుగైదు వేలు ఖర్చు చేసి పంటకు నీరందిస్తున్నాడు.

అయినప్పటికి ఒకవైపు నీరు పెడుతుంటే మరో వైపు పంట ఎండు ముఖం పడుతున్నది. దీంతో చేసేదేమిలేక వెంటక్‌రెడ్డి ఆందోళన చెందుతున్నాడు. పంట పూర్తిగా ఎండిపోతే పశువుల పాలు కాక తప్పదని వాపోతున్నాడు. వేలాది రూపాయల పెట్టుబడి బూడిదలో పోసిన పన్నీరు చందంగా మారిందని రైతు ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. పదేళ్ల కాలంలో ఎన్నడు ఇంతటి కరువును చూడలేదని ఈ సారి పంటల సాగు ప్రశ్నార్థకంగా మారిందని వాపోతున్నాడు. గత పదేళ్లు చెరువులు, కుంటలు నీటితో కళకళలాడాయని ప్రస్తుతం ఎండిపోవడంతో భూగర్భ జలాలలు అడుగంటి రైతులకు సాగునీటి కష్టాలు వచ్చినట్లు పేర్కొన్నారు. పంటలు ఎండిపోవడంతో ఆర్థికంగా తీవ్రంగా నష్ట పోతున్నట్లు ఆయన తెలిపారు. మండలంలో పంటలెండి పోతున్నా అధికారులు, ప్రజా ప్రతినిధులు కనీసం కన్నెత్తి చూడటంలేదని వాపోతున్నాడు. పంటలెండిపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతున్నాడు. రైతులకు తగిన నష్ట పరిహారం చెల్లించాలని కోరుతున్నాడు. ఇలాంటి ఘటనలు మండలంలో కోకొల్లలుగా ఉన్నా పట్టించుకునే నాథుడే లేడని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పుడే ఇలా ఉంటే రానున్న రోజుల్లో వ్యవసాయం ఎలా ఉంటుందోనని ఊహించుకుంటేనే భయంగా ఉందని రైతులు ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వం పట్టించుకోకపోతే రోడెక్కి ఆందోళనలు చేయనున్నట్లు రైతులు హెచ్చరిస్తున్నారు.

# క్యాన్సర్ చికిత్సతో సైడ్ ఎఫెక్ట్స్.. ఆసుపత్రిలో చేరిన కింగ్ చార్లెస్

బ్రిటన్ రాజు చార్లెస్–3 మరోసారి ఆసుపత్రిలో చేరారు. ఇటీవలే ఆయన క్యాన్సర్ బారిన పడిన విషయం తెలిసిందే. చికిత్స అనంతరం కోలుకున్నారు. అయితే, ఆ చికిత్స కారణంగా సైడ్ ఎఫెక్ట్స్ రావడంతో మళ్లీ ఆసుపత్రిలో చేరారు. ప్రస్తుతం ఆయన లండన్‌లోని ఆసుపత్రిలో వైద్యుల పర్యవేక్షణలో ఉన్నట్లు బకింగ్ హామ్ ప్యాలెస్ వెల్లడించింది. మరోవైపు కింగ్ చార్లెస్ ఆసుపత్రిలో చేరడంతో అధికారిక కార్యక్రమాలన్నీ వాయిదా వేసినట్లు పేర్కొంది. కాగా, 76 ఏండ్ల చార్లెస్ –3 క్యాన్సర్ బారిన పడినట్లు గతేడాది ఫిబ్రవరిలో నిర్ధరణ అయ్యింది. ప్రొస్టేట్‌కు చికిత్స సందర్భంగా వైద్య పరీక్షల్లో వ్యాధి బయటపడింది. అప్పటి నుంచి ఆయన చికిత్స తీసుకుంటున్నారు. అయితే అది ఏ రకమైన క్యాన్సరనేది అధికారికంగా వెల్లడించలేదు. ఇటీవలే బెంగళూరుకు వచ్చి కూడా వైద్యం చేయించుకున్నట్లు వార్తలు వచ్చాయి. ఇప్పుడు క్యాన్సర్ చికిత్స కారణంగా సైడ్ ఎఫెక్ట్స్ రావడంతో మళ్లీ ఆసుపత్రిలో చేరారు. 76 ఏండ్ల చార్లెస్–3 తన తల్లి క్వీన్ ఎలిజబెత్ మరణంతో 2022, సెప్టెంబర్ 8న రాజుగా బాధ్యతలు చేపట్టారు. 2023, మే 6న పట్టాభిషేకం చేశారు.

# ప్రభుత్వ పుస్తకాల్లో గ్యారెంటీ అప్పులు కనిపించట్లే




**హైదరాబాద్ – నేటి కేసరి ప్రతినిధి**

కార్పొరేషన్ల పేరిట సేకరించిన రుణాలకు ప్రభుత్వ ఖాతాల నుంచి అసలు, వడ్డీలు చెల్లించడాన్ని 'కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (కాగ్)' తప్పు పట్టింది. ఇలా చెల్లించడం వల్ల ప్రభుత్వ ఖాతాలో సరైన నిల్వలు ఉండడం లేదని ఆక్షేపించింది. కార్పొరేషన్ల పేర తీసుకుంటున్న గ్యారెంటీ రుణాలు ప్రభుత్వ ఖాతాల్లో ఎక్కడా కనిపించడం లేదు కానీ, అసలు, వడ్డీ చెల్లింపులు మాత్రం దర్శనమిస్తున్నాయని తెలిపింది. ఇది ప్రభుత్వ ఖాతాలోని నిల్వపై ప్రతికూల ప్రభావం చూపుతుందని, ప్రభుత్వ అప్పులను తక్కువ చేసి చూపుతున్నట్లు అర్థమవుతుందని పేర్కొంది. 2023–24 ఆర్థిక సంవత్సరానికి గాను ఆర్థిక ఖాతాలపై కాగ్ రూపొందించిన నివేదికను ప్రభుత్వం గురువారం శాసనసభలో ప్రవేశపెట్టింది. రాష్ట్ర అప్పులు, గ్యారెంటీ అప్పులు, రాబడులు, వ్యయాలు, మూలధన వ్యయం తదితర అంశాలను కాగ్ వివరించింది. తీసుకున్న అప్పులకు సంబంధించి ప్రభుత్వ ఖాతాలో చాలా తక్కువ నిల్వ కనిపిస్తోందని తెలిపింది. 2024 మార్చి 31 నాటికి అప్పుల సొమ్ము నిల్వ రూ.969 కోట్లు మాత్రమే కనిపించాయని.. ఇందులో తెలంగాణ విద్యుత్తు ఆర్థిక సంస్థ రుణానికి సంబంధించి రూ.422 కోట్లు, ట్రాన్స్‌కో బాండ్లకు సంబంధించి రూ.502 కోట్లు ఉన్నాయని వివరించింది. ప్రతికూల నిల్వ వంటి పరిస్థితులు ఎదురవకుండా ఉండడానికి బడ్జెట్‌లో సరైన నిబంధనలను రూపొందించుకోవాలని సూచించింది.ప్రభుత్వానికి గ్యారెంటీ ఫీజు/కమీషన్ ఏది?.. కార్పొరేషన్లకు గ్యారెంటీలు ఇచ్చినందుకు ప్రభుత్వానికి రావాల్సిన గ్యారెంటీ ఫీజు/కమీషన్ కూడా సరిగా రావడం లేదని కాగ్ పేర్కొంది. ఒక కార్పొరేషన్‌కు గ్యారెంటీ ఇచ్చిన అప్పు మొత్తం సొమ్ముపై 0.5 శాతం లేదా గ్యారెంటీ వ్యవధిపై 2 శాతం చొప్పున ఫీజు/కమీషన్‌ను ఆ కార్పొరేషన్ ప్రభుత్వానికి చెల్లించాల్సి ఉంటుంది. 2023–24లో ప్రభుత్వం ఇచ్చిన గ్యారెంటీలకు గాను కార్పొరేషన్ల నుంచి రూ.2,960 కోట్ల కమీషన్ రావాల్సి ఉండగా.. వచ్చింది మాత్రం రూ.3 కోట్లేనని కాగ్ వెల్లడించింది. గత బీఆర్ఎస్ ప్రభుత్వం అప్పులు చేస్తూ రావడం వల్ల 2023–24 నాటికి రాష్ట్ర అప్పు రూ.6,24,271 కోట్లకు చేరినట్లు తెలిపింది. ఇందులో ఎఫ్ఆర్‌బీఎం పరిధిలో తీసుకున్న అప్పుతోపాటు కార్పొరేషన్లు తీసుకున్నవి కూడా ఉన్నాయి. ఎఫ్ఆర్‌బీఎం పరిధిలో 2023 మార్చి నాటికే రూ.3,50,520కోట్ల అప్పు ఉంది. కానీ, 2023–24లో మరో రూ.53,144కోట్ల తీసుకోవడంతో అది రూ.4,03,664కోట్లకు చేరింది. కార్పొరేషన్లు రూ.2,20,607 కోట్ల అప్పులు తీసుకున్నాయి.7.32–7.75 శాతం వడ్డీతో రుణాలు.. 2023–24లో ప్రభుత్వం 7.32 నుంచి 7.75 శాతం వరకు వార్షిక వడ్డీ రేట్లతో రుణాలు తీసుకుందని కాగ్ వెల్లడించింది. 50 సార్లు రుణాలను సేకరించిందని, మొత్తం రూ.49,618 కోట్ల అప్పు తీసుకుందని వివరించింది. ఈ అప్పును 2030–2051 సంవత్సరాల మధ్య తిరిగి చెల్లించాల్సి ఉంటుందని తెలిపింది. ఇవి కాకుండా ఎల్ఐసీ, జీఐసీ, నాబార్డు వంటి సంస్థల నుంచి మరో రూ.910 కోట్ల రుణం తీసుకుందని వెల్లడించింది. పాత అప్పులు, వడ్డీల కింద రూ.12,194 కోట్లను తిరిగి చెల్లించిందని తెలిపింది. కేంద్ర ప్రభుత్వం నుంచి రుణాలు, అడ్వాన్సుల కింద మరో రూ.1,948 కోట్లు రాష్ట్రానికి అందాయని పేర్కొంది. మరోవైపు స్వల్పకాలిక రుణాలైన వేస్ అండ్ మీన్స్‌ను కూడా ప్రభుత్వం సేకరించిందని తెలిపింది. వీటి కింద 2023–24లో రూ.98,097కోట్ల అప్పు తీసుకుందని వివరించింది. అందులో రూ.97,098 కోట్లను చెల్లించిందని, వెయ్యి కోట్లు చెల్లించలేదని పేర్కొంది.కేంద్ర ప్రభుత్వ కట్టడి.. రాష్ట్ర ప్రభుత్వ అప్పులను కేంద్ర ప్రభుత్వం కట్టడి చేస్తూ వస్తోంది. 2023–24కుముందు మూడేళ్లు రాష్ట్ర ప్రభుత్వం ఇష్టానుసారంగా అప్పులు తీసుకోకుండా నియంత్రించినట్లు కాగ్ నివేదిక ద్వారా తెలుస్తోంది. 2020–21లో రూ.43,464 కోట్లను అప్పుగా తీసుకున్న ప్రభుత్వం.. 2021–22లో రూ.44,122 కోట్లను మాత్రమే తీసుకోగలిగింది. 2022–23లో కూడా మరో రూ.2,801 కోట్లను పెంచి రూ.46,923కోట్లను తీసుకోగలిగింది. 2023–24లో మరో రూ.6,221 కోట్లను పెంచి, రూ.53,144 కోట్లను తీసుకుంది.

# కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు గుడ్ న్యూస్..

## డీఏ 2 శాతం పెంపుకు కేబినెట్ ఆమోదం



కేంద్ర ప్రభుత్వంలోని ఉద్యోగులకు ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం శుభవార్త చెప్పింది. డియర్‌నెస్ అలవెన్స్ (కరవు భత్యం) 2 శాతం పెంచింది. డీఏ పెంపు ప్రతిపాదనలకు కేంద్ర మంత్రివర్గం ఆమోద ముద్రవేసింది. తాజా నిర్ణయంతో జూలై ఒకటి నుంచి చెల్లించాల్సిన డియర్‌నెస్ అలవెన్స్ రేటు 53శాతం నుంచి 55శాతానికి పెరిగింది. కేంద్రం నిర్ణయంతో కేంద్ర ప్రభుత్వంలోని దాదాపు కోటిమందికిపైగా ఉద్యోగులకు లబ్ధి చేకూరనున్నది. ఇందులో 48లక్షల మంది ఉద్యోగులు, 67లక్షల మంది పెన్షనర్లు ఉన్నారు.ప్రస్తుతం 7వ వేతన సంఘం సిఫార్సుల ప్రకారం ఉద్యోగుల జీతభత్యాలు నిర్ణయిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం సాధారణంగా ఏటా రెండుసార్లు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల డీఏ పెంచుతుంది. ఇది జనవరి, జూలైల్లో జరగాల్సి ఉన్నప్పటికీ ఏటా మార్చి, అక్టోబరులో ప్రకటిస్తూ వస్తోంది. ఆలస్యంగా ప్రకటించినా.. బకాయిలతో కలిపి జనవరి, జూలై నుంచే చెల్లిస్తారు. ముఖ్యంగా డీఏ సవరణ కోసం ఆల్ ఇండియా కన్జ్యూమర్ ప్రైస్ ఇండెక్స్ ఫర్ ఇండస్ట్రియల్ వర్కర్స్‌ను ప్రాతిపదికగా తీసుకుంటుంది. ఇదే ద్రవ్యోల్బణాన్ని అంచనా వేస్తుంది. గతేడాది అక్టోబర్‌లో దీపావళి కానుకగా డీఏ 3 శాతం పెంచిన విషయం తెలిసిందే. కేంద్రం డీఏను సవరించిన నేపథ్యంలో రాష్ట్రాలు సైతం తమ ఉద్యోగులకు ఆ మేరకు డీఏ పెంచే అవకాశం ఉంటుంది.

# అప్పుల వినియోగమెంత?

## తెచ్చిన అప్పులను పూర్తిగా ఖర్చు పెట్టని సర్కారు.. మూలధన అంచనా వ్యయంలో తగ్గుదల పరిమితికి మించి అప్పు తెచ్చిన రాష్ట్రం: కాగ్




**హైదరాబాద్ – నేటి కేసరి ప్రతినిధి**

తెచ్చిన అప్పులను ఆస్తుల సృష్టికి వినియోగించకపోవడం ఏటా చర్చనీయంగా మారుతోంది. ఏ రాష్ట్ర ప్రభుత్వమైనా అప్పు తెచ్చిన మొత్తంతో మూలధన వ్యయం కింద ఆస్తులను సృష్టిస్తుంది. కానీ.. రాష్ట్రంలో 2019 నుంచి ఏనాడూ అప్పుల సొమ్మును ఆస్తుల సృష్టికి పూర్తిస్థాయిలో వినియోగించలేదని కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్(కాగ్) గుర్తించింది. రాబడులు, వ్యయాల మధ్య అంతరం ఏర్పడినప్పుడు రాష్ట్ర ప్రభుత్వాలు అప్పుల బాట పట్టడం సాధారణమే..! ఈ అప్పులను ప్రాజెక్టుల నిర్మాణం, రోడ్లు, భవనాలు వంటి మౌలిక సదుపాయాల కల్పనకు వినియోగించాలి. వీటి వల్ల ప్రజలకు ప్రయోజనం చేకూరుతుంది. ప్రభుత్వానికి కూడా సాగునీటి ప్రాజెక్టుల ద్వారా కొంత మేర రాబడి సమకూరే అవకాశాలుంటాయి. అందుకే.. అప్పులను తప్పకుండా మౌలిక సదుపాయాల కల్పనకే వినియోగించాలంటూ కేంద్ర ప్రభుత్వం, భారతీయ రిజర్వ్ బ్యాంక్(ఆర్‌బీఐ) ఆయా రాష్ట్రాలను ఆదేశిస్తుంటాయి. తెలంగాణలో మాత్రం అప్పులను పూర్తిస్థాయిలో వినియోగించకపోవడాన్ని కాగ్ తప్పుబట్టింది. ఇదివరకు బీఆర్ఎస్ ప్రభుత్వం తాము అప్పులు చేసినా.. పెద్ద మొత్తంలో ఆస్తులను సృష్టించామని చెప్పేది. సాగునీటి ప్రాజెక్టులు, సచివాలయం, పోలీస్ కమాండ్ కంట్రోల్ వంటి భవనాలను నిర్మించామని ఆ పార్టీ నేతలు చెప్పేవారు. వాస్తవ వ్యయాలను చూస్తే మాత్రం.. తెచ్చిన అప్పులను పూర్తిస్థాయిలో మూలధన వ్యయం కింద ఖర్చు పెట్టినట్లు కనిపించడం లేదని కాగ్ ఆక్షేపించింది.

ఆశించిన మేర రాని రాబడులురాష్ట్ర ప్రభుత్వం అంచనా వేసిన మేర రాబడులు సమకూరడం లేదని కాగ్ వెల్లడించింది. భారీ మొత్తంలో అంచనాలను రూపొందిస్తున్నప్పటికీ.. సంవత్సరాంతానికి ఆదాయాలు లక్ష్యం మేర రావడం లేదని తెలిపింది. 2023–24 ఆర్థిక సంవత్సరంలో రెవెన్యూ రాబడులు 78% మేర సమకూరాయని వివరించింది. రెవెన్యూ రాబడుల అంచనా రూ.2,16,567 కోట్లుగా ఉంటే.. రూ.1,69,293 కోట్లు(78%) సమకూరాయి. రెవెన్యూ వ్యయం కింద రూ.2,11,685 కోట్లను ఖర్చు చేస్తామని ప్రభుత్వం అంచనా వేయగా.. ఆ సంవత్సరం రూ.1,68,514 కోట్ల(90%)ను మాత్రమే వ్యయం చేయగలిగింది. ఇది కేవలం ఆ ఒక్క సంవత్సరంలోనే కాదు.. అంతకుముందు కూడా అంచనాల కంటే తక్కువగా ప్రభుత్వం వ్యయం చేసిందని కాగ్ వెల్లడించింది. అప్పుల కిస్తీలు, వడ్డీ చెల్లింపులకే ప్రభుత్వం 15.90% మేర నిధులను వెచ్చించిందని కాగ్ తెలిపింది. 2023–24 ఆర్థిక సంవత్సరంలో రూ.49,977 కోట్ల ఆర్థిక లోటు ఏర్పడడం వల్ల.. దాన్ని పూడ్చుకోవడానికి రూ.40,957 కోట్ల అప్పు తీసుకున్నట్లు గుర్తుచేసింది. ఆగంతుక నిధి నుంచి రూ.కోటి, ప్రభుత్వ ఖాతా నుంచి రూ.8,984 కోట్లను సేకరించిందని వివరించింది. మొత్తం రెవెన్యూ రాబడులు రూ.1,69,293 కోట్లలో 41% నిధులను వేతనాలు, భత్యాలు, వడ్డీ చెల్లింపులు, పెన్షన్లకే ఖర్చుచేయాల్సి వచ్చిందని తెలిపింది. జీతభత్యాలకు రూ.27,981 కోట్లు, వడ్డీ చెల్లింపులకు రూ.24,347 కోట్లు, పెన్షన్లకు రూ.16,835 కోట్లు చెల్లించిందని వివరించింది. వడ్డీ చెల్లింపులు(రూ.24,347 కోట్లు–10.5%), అప్పుల కిస్తీల చెల్లింపులు(రూ.12,519 కోట్లు– 5.4%) మేర.. మొత్తం 15.9% ఉన్నాయని ఆక్షేపించింది.జీఎస్‌డీపీలో పరిమితికి మించి అప్పులు..2023–24 ఆర్థిక సంవత్సరంలో ప్రభుత్వం రాష్ట్ర స్థూల దేశీయోత్పత్తి(జీఎస్‌డీపీ) పరిమితికి మించి అప్పు చేసిందని కాగ్ ఆరోపించింది. ఎఫ్ఆర్‌బీఎం చట్టం నిబంధనల ప్రకారం.. 2023–24 ఆర్థిక సంవత్సరంలో జీఎస్‌డీపీలో రాష్ట్ర అప్పుల మొత్తం 33.10 శాతానికి మించకూడదు. కానీ.. ఆ సంవత్సరం అప్పుల మొత్తం జీఎస్‌డీపీలో 34.47శాతాని(రూ.5,17,659 కోట్ల అప్పు)కి చేరాయని కాగ్ తప్పుబట్టింది. జీఎస్‌డీపీలో ఆర్థిక లోటు(ఫిస్కల్ డెఫిసిట్) కూడా 3 శాతానికి మించకూడదు. కానీ.. రూ.49,977 కోట్ల లోటుతో 3.33 శాతానికి చేరడాన్ని కాగ్ ఆక్షేపించింది.స్థానిక సంస్థలకు రూ.13,690 కోట్ల గ్రాంట్లు:.. రాష్ట్రంలోని పంచాయతీరాజ్, పట్టణ స్థానిక సంస్థలకు 2023–24 ఆర్థిక సంవత్సరంలో ప్రభుత్వం రూ.13,690 కోట్ల గ్రాంట్లను మంజూరు చేసిందని కాగ్ వెల్లడించింది. ప్రభుత్వ రంగ సంస్థలు, స్వతంత్ర ప్రతిపత్తి సంస్థలు, ఎన్‌జీవోలు, ఇరత సంస్థలన్నింటికీ చెల్లించిన మొత్తం గ్రాంట్ల(రూ.76,773 కోట్లు)లో పంచాయతీరాజ్, పట్టణ స్థానిక సంస్థలకు చెల్లించిందే 18 శాతమని వివరించింది.




సైబర్ నేరాల కట్టడికి టెలికం కంపెనీ లు ముందుకొస్తున్నాయి. తమ నెట్‌వర్క్‌ల ద్వారా జరిగే సైబర్ నేరాలు, మోసాలు, కుంభకోణాలను కట్టడి చేసేందుకు రిలయన్స్ జియో, వొడాఫోన్ ఐడియాతో కలిసి పని చేసేందుకు ఎయిర్‌టెల్ సంసిద్ధత వ్యక్తం చేసింది. దీనికి సంబంధించి ఈ రెండు కంపెనీలకు ఒక ప్రతిపాదన చేసినట్టు టెలికం శాఖ (డాట్), ట్రాయ్‌కు తెలిపింది. సైబర్ కేటుగాళ్ల చేతుల్లో మోసపోతున్న వినియోగదారుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ఇందుకోసం అందరం కలిసి పని చేద్దామని రెండు కంపెనీలకు విడి విడిగా లేఖలు రాసింది. గత ఏడాది తొలి తొమ్మిది నెలల్లోనే సైబర్ కేటుగాళ్లు వివిద రకాల మోసాలతో అమాయక వినియోగదారుల నుంచి రూ. 11,000 కోట్లకుపైగా కొల్లగొట్టడంతో దేశవ్యాప్తంగా పోలీసుల వద్ద 17 లక్షలకుపైగా కేసులు నమోదైన విసయాన్ని ఎయిర్‌టెల్ ఆ లేఖలో గుర్తు చేసింది.తెలివి మీరిన మోసగాళ్లు.. డిజిటల్ పేమెంట్స్ పెరిగిపోవడంతో సైబర్ నేరగాళ్లు మరింతగా రెచ్చిపోతున్నారు. టెక్నాలజీ కూడా ఇందుకు కలిసి వస్తోంది. టెలికం ఖాతాదారుల ఇమెయిల్స్, మొబైల్ నంబర్లు సేకరించి ఫిషింగ్, స్పామ్‌ల ద్వారా వారి బ్యాంకు ఖాతాలు కొల్లగొడుతున్నారు. ఇంకొందరు నకిలీ లోన్ ఆఫ ర్లు, మోసపూరిత పేమెంట్స్ పేరుతో టోపీ పెడుతున్నారు. కృత్రిమ మేధ (ఏఐ) కూడా వీరికి తోడవడంతో అచ్చం ఖాతాదారుల వాయిసను అనుకరిస్తూ బంధుమిత్రులతో మాట్లాడుతూ అందినకాడికి దోచుకుంటున్నారు. దీంతో ఎయిర్‌టెల్ ఇటీవల తన ఫ్రాడ్ డిటెక్షన్ సొల్యూషన్స్‌ను పటిష్టం చేసింది. ఓటీటీ యాప్స్, వాట్సప్, టెలిగ్రాం, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రాం వంటి ప్లాట్‌ఫామ్స్ ద్వారా వచ్చే అనేక నకిలీ వెబ్‌సైట్లను బ్లాక్ చేసింది.

అయితే సైబర్ నేరగాళ్లు రోజు రోజుకీ అధునాతన టెక్నాలజీతో రెచ్చిపోతున్నందున టెల్కోలన్నీ కలిసికట్టుగా వారి ఆటకట్టించడం మేలని ఎయిర్‌టెల్ తన లేఖలో పేర్కొంది.

# భారత్ కంటే వెనకబడ్డ జపాన్.. అసలు ఆ దేశంలో ఏం జరుగుతోందో తెలిస్తే..



భారత్ జపాన్‌ను అధిగమించింది. నామినల్ జీడీపీ పరంగా ప్రపంచంలోనే నాలుగో అతిపెద్ద దేశంగా అవతరించింది. ఇది భారతీయులందరూ సంతోషించదగ్గ విషయం. అయితే, ఈ అంశానికి మరో కోణం కూడా ఉందని వెల్త్ అడ్వైజర్ హర్షల్ భట్టే లింక్డ్ఇన్‌లో రాసుకొచ్చారు. వ్యవస్థాగత లోపాలు జపాన్ వెనుకబాటుకు ప్రధాన కారణమని అన్నారు. 2010లో జపాన్ ఆర్థిక వ్యవస్థ విలువ 6 ట్రిలియన్ డాలర్లుగా ఉండేది. కానీ నేడు అది కేవలం 4.2 ట్రిలియన్ డాలర్లకు కుంచించుకుపోయింది. మరోవైపు, భారత ఆర్థిక వ్యవస్థ గత పదేళ్లలో రెండింతలై 4 ట్రిలియన్ మార్కు దాటింది. అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న దేశంగా అవతరించింది.అంతర్జాతీయ ద్రవ్య నిధి లెక్కల ప్రకారం, ఈ ఏడాది భారత వృద్ధి రేటు 6.2 శాతం నుంచి 6.5 శాతం వరకూ ఉండే అవకాశం ఉంది. వినియోగంలో వృద్ధి, మౌలిక వసతులపై పెట్టుబడులు పెరగడం వంటివి ఆర్థికాభివృద్ధికి చోదక శక్తులుగా ఉన్నాయి. అంతర్జాతీయ పెట్టుబడుల రాక పెరుగుతుండటంతో పాటు తలసరి ఆదాయం కూడా గత పదేళ్లల్లో రెట్టింపైంది.అయితే, భారత్ పూర్తిస్థాయిలో తన సామర్థ్యాలను వినియోగించుకోవట్లేదని భట్టే అభిప్రాయపడ్డారు. గతంలో జపాన్, చైనా వలెనే వరుసగా భారత్ కొన్ని సంవత్సరాల పాటు 8 శాతానికి పైగా వార్షిక వృద్ధి రేటు సాధించాల్సిన అవసరం ఉందని అన్నారు. భారత్‌లో ప్రస్తుతం మౌలిక వసతులపై పెట్టుబడి 24 శాతంగా ఉందని, ఇది 32 శాతానికి పెరగాల్సి ఉందని అభిప్రాయపడ్డారు.గొప్ప వృద్ధి రేటు సాధించాలంటే మౌలిక వసతులపై పెట్టుబడులు భారీగా పెరగాల్సి ఉందని అభిప్రాయపడ్డారు. అప్పుడే, దేశ ప్రజలను పేదరికం నుంచే బయటపడేయడం సాధ్యమవుతుందని అన్నారు. బలమైన ఆర్థిక వ్యవస్థ రూపుదిద్దుకుంటుందని చెప్పారు.ఇక జపాన్ వెనకబడటానికి ప్రధాన కారణం వృద్ధుల జనాభా పెరగడమేనని భట్టే తెలిపారు. జపాన్ జనాభాలో 65 ఏళ్లకు పైబడిన వారి వాటా 30 శాతం. దీంతో, అక్కడ కార్మికుల కొరత ఎక్కువైంది. వినియోగం, ఉత్పాదకత తగ్గాయి. వృద్ధులకు పెన్షన్లు, వైద్య ఖర్చులు భారంగా మారాయి. అంతిమంగా ఈ వ్యవస్థాగత లోపాలు జపాన్‌కు గుదిబండగా మారాయి. భారత్ పరిస్థితి ఇందుకు పూర్తిగా భిన్నం. ఇక్కడ దేశ ప్రజల సగటు వయసు 29.5 సంవత్సరాలు. దీంతో, యువత భారత ఆర్థికాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారు. అయితే , యువత శక్తి సామర్థ్యాలను పూర్తిస్థాయిలో దేశానికి ఉపయోగపడాలంటే విద్య, ఉద్యోగాల కల్పన, కొత్త నైపుణ్యాల్లో శిక్షణ అవసరమని భట్టే అభిప్రాయపడ్డారు. ఇవి లేని పక్షంలో యువ శక్తి నిరుపయోగంగా మారుతుందని హెచ్చరించారు. ప్రస్తుతం కొంత అభివృద్ధి జరుగుతున్నా చేయాల్సింది ఇంకెంతో ఉందని భట్టే ముగించారు.




# లాభాలతో ప్రారంభం.. 450 పాయింట్లకు పైగా లాభపడిన సెన్సెక్స్




యూరోపియన్ యూనియన్‌తో వాణిజ్య చర్చల పొడిగింపును జులై 9 వరకు వాయిదా వేయడంతో 50 శాతం టారిఫ్‌ల అమలు వాయిదా పడడం అంతర్జాతీయ మార్కెట్లపై సానుకూల ప్రభావాన్ని చూపింది. దీంతో దేశీయ సూచీలు కూడా ఈ వారాన్ని లాభాలతో ప్రారంభించింది.యూరోపియన్ యూనియన్‌తో వాణిజ్య చర్చల పొడిగింపును జులై 9 వరకు వాయిదా వేయడంతో 50 శాతం టారిఫ్‌ల అమలు వాయిదా పడడం అంతర్జాతీయ మార్కెట్లపై సానుకూల ప్రభావాన్ని చూపింది. దీంతో దేశీయ సూచీలు కూడా ఈ వారాన్ని లాభాలతో ప్రారంభించింది. ఐటీ, ఆటో, మెటల్ స్టాక్స్ రంగాల్లో కొనుగోళ్లు వెల్లువెత్తడంతో సోమవారం దేశీయ సూచీలు లాభపడ్డాయి. ఆసియా మార్కెట్లతో పాటు సెన్సెక్స్, నిఫ్టీ కూడా లాభాలతో ముగిశాయి. (%దీబంఱఅవంం చీవష). గత శుక్రవారం ముగింపు (81, 721)తో పోల్చుకుంటే సోమవారం ఉదయం దాదాపు 200 పాయింట్ల లాభంతో మొదలైన సెన్సెక్స్ రోజంతా లాభాల్లోనే కదలాడింది. ఒక దశలో 700 పాయింట్లకు పైగా లాభపడి 82, 492 వద్ద ఇంట్రాడే గరిష్టానికి చేరుకుంది. అయితే మధ్యాహ్నం తర్వాత అమ్మకాలు మొదలయ్యాయి. దీంతో సెన్సెక్స్ కిందకు దిగి వచ్చింది. చివరకు 455 పాయింట్ల లాభంతో 82, 176 వద్ద రోజును ముగించింది. మరో వైపు నిఫ్టీ కూడా సెన్సెక్స్ బాటలోనే కదలాడింది. 148 పాయింట్ల లాభంతో 25, 001 వద్ద రోజును ముగించింది. 25 వేల మార్క్‌కు పైన ముగిసింది. సెన్సెక్స్‌లో హడ్కో, దివీస్ ల్యాబ్స్, సోలార్ ఇండస్ట్రీస్, ఆస్ట్రాల్ లిమిటెడ్ షేర్లు లాభాల్లో ముగిశాయి. బాలకృష్ణ ఇండస్ట్రీస్, ఎటర్నల్, దాల్మియా భారత్, ఏంజెల్ వన్ షేర్లు నష్టాలను మూటగట్టుకున్నాయి. నిఫ్టీ మిడ్ క్యాప్ ఇండెక్స్ 379 పాయింట్ల లాభంతో రోజును ముగించింది. బ్యాంక్ నిఫ్టీ 173 పాయింట్లు ఎగబాకింది. డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి మారకం విలువ 85.08గా ఉంది.




# ఎక్కడ కనిపించినా విడిచిపెట్టకుండా తెచ్చి తినండి..

టొమాటోలను మనం రోజూ వంటల్లో వేస్తూనే ఉంటాం. ఏ కూర అయినా సరే టొమాటోలు లేనిదే పూర్తి కాదు. టొమాటోలను తినడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు కూడా కలుగుతాయని పోషకాహార నిపుణులు చెబుతుంటారు. అయితే టొమాటోల్లోనూ అనేక రకాలు ఉన్నాయి. వాటిల్లో రామ ములక్కాయలు కూడా ఒకటి. ఇవి టొమాటోల మాదిరిగానే ఉంటాయి. కానీ పరిమాణంలో చాలా చిన్నగా ఉంటాయి. ఇవి కూడా టొమాటోల జాతికి చెందినవే. రామ ములక్కాయలు మనకు గ్రామీణ ప్రాంతాల్లో అధికంగా లభిస్తుంది. సూపర్ మార్కెట్లు లేదా రైతు బజార్‌లలోనూ కొన్ని చోట్ల ఈ కాయలను విక్రయిస్తుంటారు. అయితే టొమాటోలలాగే రామ ములక్కాయలు కూడా మనకు ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. వీటిని కచ్చితంగా ఆహారంలో భాగం చేసుకోవాలని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.

కళ్ల ఆరోగ్యానికి..రామ ములక్కాయలను తినడం వల్ల యాంటీ ఆక్సిడెంట్లు సమృద్ధిగా లభిస్తాయి. ముఖ్యంగా ఈ కాయల్లో లైకోపీన్ అధికంగా ఉంటుంది. అందువల్లే ఈ కాయలు ఎరుపు రంగులో ఉంటాయి. లైకోపీన్ చాలా శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్. ఇది ఫ్రీ ర్యాడికల్స్ బారి నుంచి శరీరాన్ని రక్షిస్తుంది. కణాలకు జరిగే నష్టాన్ని నివారిస్తుంది. దీంతో క్యాన్సర్, గుండె జబ్బులు, డయాబెటిస్ వంటి వ్యాధులు రాకుండా జాగ్రత్త పడవచ్చు. ఈ కాయల్లో ఉండే బీటా కెరోటీన్ మన శరీరంలో విటమిన్ ఎ గా మార్పు చెందుతుంది. లుటీన్ అనే మరో యాంటీ ఆక్సిడెంట్ కూడా ఈ కాయల్లో అధికంగానే ఉంటుంది. విటమిన్ ఎ, లుటీన్ కళ్లను ఆరోగ్యంగా ఉంచుతాయి. కంటి చూపును మెరుగు పరుస్తాయి. రామ ములక్కాయల్లో ఉండే నారింజైన్, నారింజెనిన్ అనే సమ్మేళనాలు యాంటీ ఇన్ ఫ్లామేటరీ కారకాలుగా పనిచేస్తాయి. ఇవి కళ్ల వాపులను తగ్గిస్తాయి.

గుండె ఆరోగ్యానికి..రామ ములక్కాయల్లో ఉండే లైకోపీన్‌ను అధిక మొత్తంలో పొందాలంటే ఈ కాయలను ఎల్లప్పుడూ ఉడకబెట్టి మాత్రమే తినాలి. పచ్చి వాటికన్నా ఉడకబెట్టిన కాయల్లోనే మనకు లైకోపీన్ అధిక మొత్తంలో లభిస్తుంది. లైకోపీన్ వల్ల గుండె కండరాల వాపులు రాకుండా అడ్డుకోవచ్చు. రక్త నాళాల్లో బ్లడ్ క్లాట్స్ ఏర్పడకుండా నివారించవచ్చు. దీంతో హార్ట్ ఎటాక్ రాకుండా సురక్షితంగా ఉండవచ్చు. ఈ కాయల్లో ఉండే పొటాషియం రక్త సరఫరాను మెరుగు పరుస్తుంది. దీంతో బీపీ నియంత్రణలో ఉంటుంది. రామ ములక్కాయల్లో ఉండే క్లోరోజెనిక్ యాసిడ్ కొవ్వు మెటబాలిజంను పెంచుతుంది. దీంతో శరీరంలో పేరుకుపోయిన మొండి కొవ్వు సైతం కరిగిపోతుంది. ఫలితంగా అధిక బరువు సులభంగా తగ్గుతారు.

ఎముకల ఆరోగ్యానికి.. రామ ములక్కాయల్లో ఉండే లైకోపీన్ క్యాన్సర్లు రాకుండా అడ్డుకుంటుందని సైంటిస్టుల అధ్యయనాల్లో తేలింది. ముఖ్యంగా ప్రోస్టేట్, బ్రెస్ట్ క్యాన్సర్లు రాకుండా సురక్షితంగా ఉండవచ్చు. లైకోపీన్ వల్ల మహిళల్లో ఎముకలు ఆరోగ్యంగా, దృఢంగా మారుతాయి. వృద్ధాప్యంలో వచ్చే ఆస్టియో పోరోసిస్ రాకుండా అడ్డుకోవచ్చు. ఈ కాయల్లో



ఉండే క్యాల్షియం, విటమిన్ కె ఎముకలను ఆరోగ్యంగా ఉంచుతాయి. విరిగిన ఎముకలు అతుక్కుంటున్న వారు ఈ కాయలను తింటుంటే ఎంతగానో ఫలితం ఉంటుంది. చర్మం లేదా జుట్టు సమస్యలు ఉన్నవారు ఈ కాయలను మెత్తని పేస్ట్‌లా చేసి ఫేస్ ప్యాక్ లేదా హెయిర్ ప్యాక్‌లా కూడా ఉపయోగించవచ్చు. ఫేస్ ప్యాక్ చేసుకుంటే అందులో కాస్త తేనె కలపాలి. అదే జుట్టుకు వాడితే ఆ పేస్ట్‌లో కాస్త పెరుగు కలిపి వాడాలి. దీంతో చర్మం కాంతివంతంగా మారి మెరుస్తుంది. యవ్వనంగా కనిపిస్తారు. శిరోజాలు ఒత్తుగా పెరిగి దృఢంగా, ఆరోగ్యంగా ఉంటాయి. చుండ్రు, జుట్టు రాలడం తగ్గుతాయి. ఇలా రామ ములక్కాయలతో అనేక

# రోజుకు ఒక యాపిల్ పండును కచ్చితంగా తినాల్సిందే..



రోజూ ఒక యాపిల్ పండును తింటే డాక్టర్ వద్దకు వెళ్లాల్సిన అవసరం రాదని చెబుతుంటారు. అయితే ఈ నానుడి పూర్వకాలం నుంచి ఉన్నదే. దీని వెనుక శాస్త్రీయ కారణాలు ఏమీ లేనప్పటికీ మనకు ప్రకృతిలో అందుబాటులో ఉన్న అత్యంత పోషక విలువలు కలిగిన పండ్లలో యాపిల్ ఒకటి. ఇందులో మన శరీరానికి కావల్సిన దాదాపు అన్ని విటమిన్లు, మినరల్స్ లభిస్తాయి. అందుకనే ఈ పండును రోజూ తినాలని వైద్యులు సూచిస్తుంటారు. అయితే రోజుకో యాపిల్ పండును కచ్చితంగా తినాల్సిందేనని సోషకాహార నిపుణులు చెబుతున్నారు. అది ఎందుకనే విషయంపై కూడా వారు సమాధానాలు చెబుతున్నారు. అవేమిటంటే..జీర్ణ సమస్యలకు.. నేటి తరుణంలో చాలా మంది మలబద్దకం సమస్యతో బాధపడుతున్నారు. చిన్నారుల నుంచి పెద్దల వరకు ఈ సమస్య చాలా మందిని ఇబ్బందులకు గురి చేస్తోంది. మలబద్దకం సమస్య నుంచి ఎలా బయట పడాలా అని ఆలోచిస్తున్నారు. దీన్ని నిర్లక్ష్యం చేస్తే శరీరంలో వ్యర్థాలు పేరుకుపోతాయి. ఇది అవయవాల ఫెయిల్యూర్‌కు దారి తీస్తుంది. మలబద్ధకాన్ని నివారించకపోతే దీర్ఘకాలంలో ఇది పైల్స్‌గా మారుతుంది. అప్పుడు సమస్య మరింత ఎక్కువవుతుంది. అయితే ఈ సమస్యకు పూర్తిగా చెక్ పెట్టేందుకు యాపిల్ పండు పనిచేస్తుంది. దీన్ని రోజూ తింటే మలబద్దకం తగ్గడమే కాదు, జీర్ణ వ్యవస్థ కూడా ఆరోగ్యంగా ఉంటుంది. గ్యాస్, కడుపు ఉబ్బరం నుంచి ఉపశమనం లభిస్తుంది. అసిడిటీ సమస్య బాధించదు. అజీర్తి తగ్గుతుంది. చాలా మంది ఈ సమస్యలను ఎదుర్కొంటున్నారు కనుక వీటికి మెడిసిన్లను వాడే బదులు రోజుకు ఒక యాపిల్ పండును తింటే ఎంతో మేలు చేస్తుందని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. కనుకనే రోజుకు ఒక యాపిల్‌ను తినాలని వారు సూచిస్తున్నారు.గుండె ఆరోగ్యానికి.. ఇక జీర్ణ వ్యవస్థల తరువాత అసలు సమస్య గుండెకు సంబంధించింది. ప్రస్తుతం చాలా మంది గుండె పోటు బారిన పడుతున్నారు. గతంలో పెద్దలకు మాత్రమే ఇది వచ్చేది. కానీ ఇప్పుడు చిన్న వయస్సులో ఉన్నవారు కూడా గుండె పోటుతో మరణిస్తున్నారు. అయితే ఇలా కాకుండా ఉండాలంటే రోజుకు ఒక యాపిల్‌ను తినాలని వైద్యులు సూచిస్తున్నారు. యాపిల్‌ను తింటే కొలెస్ట్రాల్ లెవల్స్ తగ్గుతాయి. బీపీ అదుపులోకి వస్తుంది. రక్త నాళాలు ఆరోగ్యంగా ఉంటాయి. తీవ్ర రక్త స్రావం జరగకుండా అడ్డుకోవచ్చు. ఇన్ని లాభాలు ఉన్నాయి కనుకనే గుండె ఆరోగ్యంగా ఉండాంటే రోజూ ఒక యాపిల్‌ను తినాల్సిందేనని వారు సూచిస్తున్నారు.అధిక బరువుకు.. ప్రస్తుతం చాలా మందిని ఇబ్బందులకు గురి చేస్తున్న సమస్యల్లో అధిక బరువు కూడా ఒకటి. బరువు తగ్గడం అన్నది చాలా కష్టంగా మారుతోంది. అయితే రోజుకో యాపిల్‌ను తింటే బరువును సులభంగా తగ్గించుకోవచ్చని వైద్యులు చెబుతున్నారు. రోజుకో యాపిల్‌ను తింటే టైప్ 2 డయాబెటిస్ అదుపులో ఉంటుందని, ఊపిరితిత్తులు మెరుగ్గా పనిచేస్తాయని, మెదడు ఆరోగ్యంగా ఉంటుందని అంటున్నారు. ఎముకలు దృఢంగా, ఆరోగ్యంగా ఉండాలన్నా కూడా యాపిల్ పనిచేస్తుంది. ఇందులో ఉండే విటమిన్ కె, క్యాల్షియం ఎముకల సాంద్రతను పెంచుతాయి. దీంతో ఎముకలు దృఢంగా మారుతాయి. ఇలా ఇన్ని లాభాలు ఉన్నాయి కనుకనే రోజూ ఒక యాపిల్‌ను తినాల్సిందేనని వైద్యులు సూచిస్తున్నారు.








ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ ప్రముఖ దర్శకుడు అట్లీ కాంబోలో తెరకెక్కబోతున్న పాన్ ఇండియా మూవీ ఏ స్థాయిలో ఉండబోతోందో తెలియచేస్తూ విడుదల చేసిన వీడియో సోషల్ మీడియాలో సెన్సేషనల్ గా మారిపోయింది. ప్రతిష్ఠాత్మక నిర్మాణ సంస్థ సన్ పిక్చర్స్‌కళానిధి మారన్ సమర్పణలో నిర్మించే ఈ సినిమా అంతర్జాతీయ స్థాయిలో ఉంటుందనేదీ ఈ వీడియో చూస్తుంటే తెలుస్తోంది. ఈ సినిమాతో మూడు అద్భుతమైన శక్తులు ఒకటి కాబోతున్నాయని విశ్లేషకులు అంటున్నారు. 'పుష్ప' చిత్రంతో పాన్ ఇండియా స్టార్ గా ఆవతరించిన అల్లు అర్జున్ నటించిన 'పుష్ప–2' లాస్ట్ ఇయర్ బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్ గా నిలిచింది. అలానే హిందీ చిత్రం 'జవాన్'తో పాటు తమిళచిత్రాలు 'బిగిల్, మెర్సల్'తో అట్లీకి జాతీయ స్థాయిలో పేరు ప్రఖ్యాతులు లభించాయి. ఇక వీరిద్దరితో కలిసి సినిమా నిర్మించబోతున్న సన్ పిక్చర్స్ కు గొప్ప ట్రాక్ రికార్డ్ ఉంది. ఈ ముగ్గురి కలయికలో వచ్చేది ఖచ్చితంగా అందరి అంచనాలు మించే వండర్ ఫుల్ ప్రాజెక్ట్ అవుతుందని అంతా నమ్ముతున్నారు. హాలీవుడ్ టెక్నీషియన్స్ ను కలిసి బన్నీ, అట్లీకి అక్కడ నుండి వచ్చిన ఫీడ్ బ్యాక్ మరింత బూస్టప్ ఇచ్చేది గా ఉంది. గ్రాఫిక్స్, విజువల్ ఎఫెక్ట్స్ హాలీవుడ్ స్థాయిలో ఉంటాయని అర్థమౌతోంది. సంచలన దర్శకుడు అట్లీ తొలిసారి తెలుగులో రూపొందిస్తున్న ఈ అంతర్జాతీయ పాన్ ఇండియా సినిమా ఈ యేడాది చివర్లో ప్రారంభం కానుంది. దీనికి సంబంధించిన మరిన్ని వివరాలను త్వరలోనే మేకర్స్ తెలియచేస్తామని అంటున్నారు.

# సౌత్ నుంచి పాన్ ఇండియా అందుకే ఆలస్యం!



మరి ఇంతకాలం పాన్ ఇండియా సినిమా ఎందుకు ఆలస్యం అయిందనే ప్రశ్న నటి సమంత ముందుకు వెళ్లింది. సౌత్ ఇండస్ట్రీ నుంచి రిలీజ్ అయిన తొలి పాన్ ఇండియా సినిమా బాహుబలి రాజమౌళి దర్శకత్వం వహించిన ఈ సినిమాతో పాన్ ఇండియా మార్కెట్ లో బాహుబలి ఓ సంచలనంమైంది. ఇండియన్ బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లు సాధించిన అతి పెద్ద ఫ్రాంచైజీగా అవతరించింది. సోలోగా చూసుకుంటే? ఆ రికార్డు దంగల్ పేరిట ఉంది. కానీ–హుబలి–2 మాత్రం దంగల్ వసూళ్లకు దగ్గరకు వెళ్లింది. ఆ లెక్కలో చూస్తే బాక్సాఫీస్ వద్ద రెండవ సినిమాగా రికార్డు అందుకున్నట్లు. ఒకే ఫ్రేమ్ లో చిరు, మహేష్, చరణ్ ఆ తర్వాత కన్నడ నుంచి కేజీఎఫ్ పాన్ ఇండియాలో రికార్డుల మోత మోగించింది. అటుపై కాంతారఆర్ ఆర్ ఆర్ కార్తికేయ–2పుష్పలాంటి చిత్రాలు పాన్ ఇండియాలో సంచలన విజయం సాధించాయి. అప్పటి నుంచి పాన్ ఇండియా అన్నది టాలీవుడ్ లో చాలా కామన్ గా మారిపోయింది. కోలీవుడ్ కి మాత్రం పాన్ ఇండియా ఇంకా తీరని కోరికగానే ఉంది. ఆ విషయంలో టాలీవుడ్ ని పాన్ ఇండియా మార్కెట్ని అందుకోవాలని తంబీలు గట్టి ప్రయత్నాలైతే చేస్తున్నారు. టాక్ ఎలా ఉందంటే? మరి ఇంతకాలం పాన్ ఇండియా సినిమా ఎందుకు ఆలస్యం అయిందనే ప్రశ్న నటి సమంత ముందుకు వెళ్లింది. అందుకు ఆమె ఇచ్చిన సమాధానం ఆమె మాటల్లోనే.. రాజమౌళి తన పాన్ ఇండియా సినిమాలతోనే అక్కడ మార్కెట్లో గేట్లు తెరిచారు. అందరూ పాన్ ఇండియా సినిమాకి ఇంత సమయం ఎందుకు పట్టిందని అడుగు తున్నారు. దీనికి కారణం దక్షిణాదిలో గొప్ప నిర్మాతలున్నా మార్కెటింగ్ పరంగా వారు అంత బలంగా లేకపోవడం వల్లేనని నేను అనుకుంటున్నాను. ఒక భాష నుంచి మరో భాషలోకి సినిమాని తీసుకెళ్లడం అన్నది అంత సులువైన పని కాదు. అందుకోసం చాలా గ్రౌండ్ వర్క్ చేయాల్సి ఉంటుంది. నాకు తెలిసి ఇదొక చైన్ సిస్టమ్ లాంటింది. కంటెంట్ కూడా పాన్ ఇండియాకి కనెక్ట్ అయ్యేలా ఉండాలి. ఇవన్నీ కుదిరినప్పుడే పాన్ ఇండియాలో సినిమా రిలీజ్ కి అవకాశం ఉంటుంది. అందుకు ధైర్యం కూడా చాలా అవసరం%–% అని అంది.

# సినిమాటిక్ క్రియేటివిటీ

## ... సైంటిఫిక్ ఎక్స్ పెరిమెంట్స్!



ఊహలకు రెక్కలు వస్తే వాస్తవాలు పరుగులు తీస్తాయని ఓ సామెత. ఇది నవ్వుతాలుకు అన్నట్టుగా ఉంటుంది కానీ, ఇందులో ఎంతో వాస్తవం ఉంది. ఓ నాటి ఊహ– మరో నాటికి వాస్తవం కావచ్చునని శాస్త్రవేత్తలు సైతం అంగీకరిస్తున్నారు. అదే తీరున సినిమా క్రియేటివిటీ – సైంటిఫిక్ ఎక్స్ పెరిమెంట్స్ కు దారి తీస్తోంది. దశాబ్దాల క్రిందట విఖ్యాత అమెరికన్ రచయిత ఐజాక్ అసిమోవ్ రాసిన 'రోబో' నవలల ఆధారంగానే నేడు 'ఆర్టిఫిసియల్ ఇంటెలిజెన్స్' కు న్యాయసూత్రాలు రూపొందిస్తున్నారంటే ఆశ్చర్యం కలుగక మానదు. అసిమోవ్ రోబో నవలల ఆధారంగా కొన్ని సినిమాలు వెలుగు చూశాయి. ఇక 'జురాసిక్ పార్క్' సినిమాను చూసి అంతరించి పోయిన జంతుజాలాన్ని పునః సృష్టి చేసేలా 'జీన్ ఎడిటింగ్' సాగుతోంది. అలాగే బుల్లితెరపై విశేషాదరణ చూరగొన్న 'గేమ్స్ ఆఫ్ థ్రాన్స్'లోని డైర్ వూల్ఫ్ ను చూసి ఇప్పుడు రీక్రియేషన్ చేశారు. నిజానికి డైర్ వూల్ఫ్ అన్న జంతుజాతి అంతరించి 12,500 సంవత్సరాలయింది. 'గేమ్ ఆఫ్ థ్రాన్స్'లో గ్రాఫిక్స్ ద్వారా రూపొందిన డైర్ వూల్ఫ్ ను చూసినప్పటి నుంచీ జీన్ సైంటిస్ట్స్ ఆ జీవిని రీక్రియేట్ చేసే పనిలో పడ్డారు. అమెరికాకు చెందిన 'కొలొస్సల్ బయోసైన్సెస్' అనే బయోటెక్నాలజీ అండ్ జెనెటిక్ ఇంజనీరింగ్ కంపెనీ జీన్ ఎడిటింగ్ విధానంతో మొత్తానికి 12500 ఏళ్ళ క్రితం ఈ భూమిపై సంచరించి తరువాత అంతమై పోయిన డైర్ వూల్ఫ్ పిల్లలను సృష్టించింది. ఈ ప్రయోగశాలలో మూడు డైర్ వూల్ఫ్ పిల్లల్లో రెండు మగవి, ఒకటి ఆడది. మగ డైర్స్ కు రోమన్ సామ్రాజ్య నిర్మాణరూపశిల్పులైన కవల సోదరులు రొములస్, రెమస్ అన్న పేర్లు పెట్టారు. ఇక 'గేమ్ ఆఫ్ థ్రాన్స్'లో కీలకమైన పాత్ర ఖలీసి పేరును ఆడ డైర్ పిల్లకు జోడించారు. 12500 ఏళ్ళ నాటి మంచు యుగంలో సంచరించిన డైర్ వూల్ఫ్ పిల్లలను పునఃసృష్టించిన వైనాన్ని హాలీవుడ్ జనం కూడా విశేషంగా చర్చించుకుంటున్నారు. కొందరు 'జురాసిక్ పార్క్' నవల రచయిత మైఖేల్ క్రిచ్ టన్ ను, ఆ చిత్ర దర్శకుడు స్టీవెన్ స్పీల్ బెర్గ్ ను గుర్తు చేసుకోగా, మరికొందరు 'గేమ్ ఆఫ్ థ్రాన్స్' రైటర్ జార్జ్ రేమండ్ మార్టిన్ ను తలచుకుంటున్నారు. వీరిలో స్పీల్ బెర్గ్, జార్జ్ రేమండ్ మార్టిన్ జీవించే ఉన్నారు. వారిద్దరూ డైర్ వూల్ఫ్స్ పిల్లల గురించి మిత్రులతో సన్నిహితులతో భలేగా ముచ్చటిస్తున్నారు. తాను 'గేమ్ ఆఫ్ థ్రాన్స్'లో చొప్పించిన ఓ అంతరించి పోయిన జంతువును సైంటిస్ట్స్ తిరిగి సృష్టించడం పట్ల మార్టిన్ ఆనందం అంతా ఇంతా కాకుండా ఉంది. ఇక సినిమా లవర్స్ గతంలో తాము వీక్షించిన సైన్స్ ఫిక్షన్ మూవీస్ ను, వాటిలో తాము భావించిన అభూతకల్పనలను గుర్తు చేసుకోవడం విశేషం! అలా సైన్స్ ఫిక్షన్ లవర్స్ గుర్తు చేసుకుంటున్న చిత్రాలలో జీన్ ఎడిటింగ్ ఆధారంగా రూపొందిన 'జురాసిక్ పార్క్' (1993) ముందు వరుసలో నుంచుంది.

# సోషల్ మీడియాలో నాయకుల ప్రతిష్టకు భంగం

సోషల్ మీడియాలో నాయకుల ప్రతిష్టకు భంగం వాటిల్లేలా అసభ్యకరమైన పోస్టులు పెట్టడం, నేతల ఇళ్లల్లోని మహిళలపై సభ్య సమాజం సిగ్గుపడేలా కామెంట్లు చేయడం, మార్ఫింగ్ ఫోటోలు పోస్ట్ చేయడం వంటి వ్యవహారాలపై ఏపీ పోలీసులు ఉక్కుపాదం మోపుతున్న సంగతి తెలిసిందే. ఈ విషయంలో ఆ పార్టీ, ఈ పార్టీ అనే తేడాలేవీ లేకుండా చర్యలు ఉంటాయని సీఎం చంద్రబాబు తెలిపారు. దీంతో.. మరింత దూకుడు పెంచిన పోలీసులు పలువురుకి నోటీసులు జారీ చేస్తుండగా.. మరికొంతమందిని అరెస్ట్ చేసినట్లు చెబుతున్నారు. ఈ తరుణంలో... గతంలో టీడీపీ అధినేత చంద్రబాబు, జనసేన అధినేత పవన్ కల్యాణ్ లతో పాటు నారా లోకేష్, నారా బ్రాహ్మణి ల వ్యక్తిత్వాన్ని కించపరిచేలా పోస్టులు పెట్టారంటూ దర్శకుడు ఆర్జీవీపై పలు స్టేషన్ లలో కేసులు నమోదయ్యాయి.. దర్శకుడు రామ్ గోపాల్ వర్మ గురించి, ఆయన వ్యాఖ్యలు, ఆయన చుట్టూ ఉన్న వివాదాల గురించి ప్రత్యేకంగా చెప్పనవసరం లేదన్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో గతంలో ఆయన చేసిన చిత్రం "వ్యూహం" ప్రమోషన్స్ సమయంలో చంద్రబాబు, లోకేష్, బ్రాహ్మణిల వ్యక్తిత్వాన్ని కించపరిచేలా పోస్టులు చేశారని తాజాగా ఆయనపై ప్రకాశం జిల్లా మద్దిపాడు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు తెలుగుదేశం పార్టీ మద్దిపాడు మండల ప్రధాన కార్యదర్శి రామలింగం... రామ్ గోపాల్ వర్మ పై ఫిర్యాదు చేశారు. దీంతో... పోలీసులు ఐటీ చట్టం కింద ఆర్జీవీపై కేసు నమోదు చేశారు. మరోపక్క గుంటూరు జిల్లాలోని తుళ్లూరు పోలీసులు రామ్ గోపాల్ వర్మపై కేసు నమోదు చేశారు. గతంలో... చంద్రబాబు, పవన్ కల్యాణ్, లోకేష్ లపై అసభ్యకర పోస్టులు పెట్టారని టీడీపీ రైతు విభాగం ఉపాధ్యక్షులు నూతలపాటి రామారావు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా అర్జీవీపై చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు! కాగా... ఏపీ రాజకీయాలను ఆధారం చేసుకుని ఆర్జీవీ పొలిటికల్ డ్రామా "వ్యూహం" చిత్రాన్ని తెరకెక్కించిన సంగతి తెలిసిందే. ఈ సినిమాని 2023 డిసెంబర్ 29న విడుదల చేయాలని భావించినా.. దీనికి సెన్సార్ సర్టిఫికెట్ రద్దు చేయాలని కోరుతూ తెలంగాణ హైకోర్టులో నారా లోకేష్ పిటిషన్ దాఖలు చేశారు. సినిమా విడుదలను నిలిపివేయాలని కోరారు. అనంతరం ఎన్నో సందిగ్ధతల మధ్య మార్చి 2024లో ఈ సినిమా విడుదలయ్యింది. ఇక ఈ సినిమా ప్రమోషన్స్ సమయంలో చంద్రబాబు పై ఆర్జీవీ సోషల్ మీడియాలో భారీగా పోస్టులు పెట్టరు! ఈ క్రమంలో తాజాగా వర్మపై పలు కేసులు నమోదయ్యాయి!.

విలేకరులు కావలెను.

నేటికేసరి జాతీయ తెలుగు దినపత్రిక గత 15 సం॥ లుగా పాఠకుల ఆదరాభిమానాలు పొందుతూ అంచెలంచెలుగా ఎదిగి దినదినాభివృద్ధి చెందుతూ 16 సం॥లో అడుగు పెట్టి, ప్రతిరోజూ కొన్ని లక్షల మంది వీక్షిస్తున్న నేటికేసరి జాతీయ తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాల్లో అన్ని జిల్లా, నియోజకవర్గ, మండల కేంద్రాల్లో రిపోర్టర్‌గా పని చేయుటకు అనుభవజ్ఞులైన విలేకరులు కావలెను.

నేటికేసరి
NETI KESARI TELUGU DAILY తెలుగు దినపత్రిక

జి. వెంకటేశ్వర్లు, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ఇంచార్జ్
సెల్: 9849128915

Office Address: H.No. 1-1-562/1, Gandhi Nagar, Hyderabad - 20

NETI KESARI JATHIYA PATRIKA: Printer, Publisher and Owned by VAMSEE KESARI , Published from: H.No. 1-1-508/1/A, Gandhi Nagar, Mushirabad,Hyderabad-20,Telanagana State.
Printed at SRI VARUN PRINTERS & PUBLICATIONS, H.No. 1-1-562/1, Gandhi Nagar ,Hyderabad-20,T.S, Editor: VAMSEE KESARI ,RNI NO: TSTEL/2009/34268 Call: 7093220262. kesarivamsee97@gmail.com